# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం19, జూన్, 2023 16 పేజీలు


## మహబూబాబాద్ తహశీల్దార్‌పై దాడి





ఇద్దరిపై కేసు నమోదు

2లో..

### రిటైర్డు ఎంపీడీవో రామక్రిష్ణయ్య

# హత్య



మూడురోజుల అనంతరం వీడిన మిస్టరీ

గంటలపాటు కుటుంబ సభ్యుల రాస్తారోకో

నిందితులపై చర్యలకు డిమాండ్

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ: రిటైర్డు ఎంపీడీవో నల్లాల రామక్రిష్ణయ్య కిడ్నాప్ అనంతరం హత్య ఉదంతం మిస్టరీ వీడింది. సంఘటనకు సంబంధించిన కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. ఈనెల 15వ తేదీన రామక్రిష్ణయ్యను బచ్చన్నపేట మండలం పోచన్నపేట శివారులో కొంతమంది కిడ్నాప్ చేశారు. అదేరోజు కుటుంబ సభ్యులు పలువురు అనుమానితులపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసునమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు తెలిపారు.

## గిరిజనుల కన్నీటిగోస



త్రాగునీరు లేక విలవిలలాడుతున్న ఐలాపూర్ గిరిజనులు


చెలిమెనీరే దిక్కవుతున్న వైనం

మండుటెండలలో గోస పడుతున్న గిరిజనం

సమీక్షలకే అధికారులు పరిమితమా అంటున్న ప్రజలు

కన్నాయిగూడెం, ప్రభాతవార్త: అనుక్షణం ప్రజా సంక్షేమహితమే తమ ధ్యేయమని, ఆదివాసీలను అక్కున చేర్చుకున్న తెలంగాణ రాష్ట్రష ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ఇంకా పురిటి నొప్పులు పడుతూనే ఉంది.





నారాయణ విద్యాసంస్థలు-ఇండియా
JEE ADV. 2023 ఆల్ కేటగిరీ 200లోపు ర్యాంకులు
51 54 55 56 58 58 61 61 63 67 68
69 69 70 71 72 75 78 78 79 80 82
84 87 90 92 93 93 93 94 98 98 99
99 101 102 102 103 105 108 108 109 111 112
113 117 118 119 120 124 124 126 128 130 130
131 132 132 133 135 136 137 137 137 137 138
141 143 145 145 147 149 152 152 153 154 155
156 157 164 165 166 167 167 170 174 175 176
177 181 183 185 188 191 193
and many more...
TOTAL SELECTIONS
3907
అన్ని కేటగిరీలలో 1000 లోపు ర్యాంకుల వృద్ధి 20 శాతం సుమారుగా
612
721
2022
2023
వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 10 లోపు
20
వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 100 లోపు
108
వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 1000 లోపు
721
JEE-MAIN / ADV. LONG TERM NEW BATCH COMMENCES ON
29-06-2023
NARAYANA
EDUCATIONAL INSTITUTIONS
Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice
Scan above to find your nearest branch
Call: 1800 102 3344
SUBSCRIBE
www.narayanagroup.com





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM






వరంగల్ fb.com/vaartha

PUBLISHED FROM WARANGAL, KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

19-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 139 పేజీలు : 8+16 వెల : 6.50




# గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే సమాచారం అందివ్వాలి

-మావోయిస్టులకు కాలం చెల్లిపోయింది..
-మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి
-కనుకునూర్ గ్రామంలో కార్డెన్ సర్చ్



**మహాముత్తారం, జూన్ 18, ప్రభాతవార్త**

గ్రామాల్లో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలసీఉలకు సమాచారం అందివ్వాలని మహాముత్తారం(అడవి ముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి అన్నారు. ఆదివారం మహాముత్తారం మండలంలోని కనుకునూర్ గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించి గ్రామ కూడలిలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించి ఎస్ఐ సుధాకర్ దాసరి మాట్లాడారు. మావోయిస్టులకు ఎలాంటి ప్రవేశం లేదని, ప్రస్తుతం ప్రజలకు ప్రభుత్వం నుండి అన్ని రకాల వసతులు లభిస్తున్నాయని తెలిపారు. మావోయిస్టులకు కాలం చెల్లిందని, మావోయిస్టులకు ఎవరూ సహకరించ కూడదని తెలిపారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం అందివ్వాలని, సమాచారం చేరవేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అంతేగాకుండా ఎండలు వీపరీతంగా ఉన్నందున వడదెబ్బ తాకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని, వారికి విద్య, క్రీడలపై దృష్టి కేంద్రీకరించేలా చూసుకొని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు. గ్రామాలల్లో నిషేధిత గుడుంబా, నాటుసారా, గంజాయి, గుట్కా, మట్కా తదితర వాటిని విక్రయించినా, సేవించినా వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా, నాటుసారా వల్ల అనేక మంది అనారోగ్యాల భారిన పడి మృత్యువాత పడి వారి కుటుంబాలు అతి చిన్న వయస్సులోనే వీధిన పడుతున్నాయని అన్నారు. కావున నిషేధిత వస్తువుల జోలికి వెళ్లకుండా వారి కుటుంబాలను సుగమనం చేసుకోవాలని ఎస్ఐ సుధాకర్ దాసరి సూచించారు. వారితో పాటు సివిల్ పోలీసులు, సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.






## ఘనంగా మంచినీళ్ల పండగ దినోత్సవ వేడుకలు

**కాటారం, జూన్ 18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది త్సు వాల్లో భాగంగా ఆదివారం కాటారం మండలంలోని 24గ్రామ పంచాయతీల్లో గల సర్పంచ్ల అధ్యక్షతన తెలంగాణ మంచినీళ్ల పండగ దినోత్స వాన్ని కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా త్రాగునీటి ట్యాంక్ల వద్ద మహిళలు ముగ్గులు వేసి అలరించారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానింపజేశారు. గ్రామ కూడళ్లలో ప్లెక్సీలను ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపిటీసీ తోట జనార్ధన్, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, పంచాయతీ సిబ్బంది కాటారం గ్రామ పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా గుమ్మళ్లపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన వేడుకలో కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, కొత్తపల్లిలో జరిగిన కార్యక్రమంలో యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య పాల్గొన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలో మండల స్థాయి అధికారులు, గ్రామాల ఇంచార్జ్ అధికారులుగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమాలల్లో సర్పంచ్లు, ఎంపిటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపి సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మంచినీటి దినోత్సవ వేడుకలు

**మల్హర్‌రావు, జూన్ 18, ప్రభాతవార్త**

మండలంలోని తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల, వల్లెంకుంట, కొయ్యూరు, ఎడ్లపల్లి, అన్సాన్‌పల్లితో పాటు తదితర గ్రామాల్లో తెలంగాణ అవతరణ దినోత్స వం సందర్భంగా దశాబ్ది త్సు వాల్లో భాగంగా ఆదివారం మంచినీళ్ల పండుగ వేడుకలను ఆయా గ్రామాల సర్పంచ్లు, స్పెషల్ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ల వద్ద రంగురంగుల ముగ్గుఉ వేసి అన్ని వార్డుల్లో ర్యాలీలు నిర్వహించి పండుగలా వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అవినాష్, సర్పంచ్లు సుంకరి సత్యనారాయణ, గోనె పద్మ-శ్రీనివాస్ రావు, ఇనగంటి విజయ-నాగేశ్వర రావు, పులిగంటి మమత-నర్స య్య, ఉపసర్పంచ్లు, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పిఆర్ డిఈ సాయిలు, ఏఈ అశోక్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సెర్ఫ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల తీరుపై తాడిచర్ల సర్పంచ్ అసంతృప్తి..!

-సమాచారం ఇవ్వకుండా అవమానపరుస్తున్నారని వెల్లడి
-సోషల్ మీడియా సర్పంచ్ పోస్ట్ వైరల్‌గా మారిన వైనం
-బిఆర్ఎస్ పార్టీలో ఒక్కటొక్కటిగా అసంతృప్తి పోరు..
-మండల నాయకుల ఒంటెద్దు పోకడలే ఇందుకు కారణమా..?

**మల్హర్‌రావు, జూన్ 18, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీలో అసంతృప్తి ఒక్కటొక్కటిగా పెలుంలబికులుతుంది, ఇందుకు కొంతమంది బిఆర్ఎస్ మండల నాయకులు ఒంటెద్దు పోకడలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండలకేంద్రమైన తాడిచర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ ఆదివారం సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వివిధ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారి అసంతృప్తికి ఆజ్యం పోసింది. ఈవిషయంపై స్థానిక సర్పంచ్ సుంకరి సత్యనారాయణ ఆదివారం విలేకరులతో మాట్లాడారు. తాడిచర్ల మానేరు వంతెన ప్రారంభానికి సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు వంతెన ప్రారంభానికి వస్తున్న నేపథ్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముందస్తుగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంతో పాటు గత కొద్ది రోజులుగా పార్టీ కార్యక్రమాలకు తనను ఆహ్వానించకుండా వర్గాలు ఏర్పాటు చేసుకొని ఒక వర్గానికి కొమ్ముకాస్తు పార్టీలో చీలికలకు కుట్రలు చేస్తున్నారని, మండల నాయకలుగా చలామణీ అవుతూ పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా తనను ఆహ్వానించక పోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఒంటెద్దు పోకడతో పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. వీరి తీరుపై నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు దృష్టి సారించాలని, ఇలాంటి నాయకుల తీరు పార్టీకి నష్టం జరుగుతుందని తెలిపారు. అనేక అభివృద్ధి పనులు చేపట్టి తాడిచర్లలో ఎన్నో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీలు, అభివృద్ధి పనులు చేసి ప్రజల మన్ననలు పొందామన్నారు. తాడిచర్ల గ్రామాన్ని ఇంతకముందు ఏపాలకవర్గం చేయని అభివృద్ధి పనులు చేసిన ఒక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అయిన తననే పక్కన పెట్టే ప్రయాత్నాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చేస్తున్నారంటూ ఆవేదనకు గురయ్యారు. త్వరలోనే పార్టీ అధిష్టానం, పుట్ట మధూకర్ దృష్టికి తీసుకెళ్లి పార్టీలో ఉండాల వద్ద అన్న నిర్ణయాన్ని తీసుకుంటామని పేర్కొన్నారు.

## నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని సందర్శించిన పలిమెల సర్పంచ్




**పలిమెల, జూన్ 18, ప్రభాతవార్త**

గణపురం చెరవు వద్ద ఉన్న నీటి శుద్ధీకరణ(డబ్ల్యుటిపి) కేంద్రాన్ని ఆదివారం పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి సందర్శించారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా మంచినీళ్ల పండగ సందర్భంగా మిషన్ భగీరథ శాఖ నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశాన్ని హాజరై నీటి శుద్ధీకరణ ప్లాంట్‌ను సందర్శించి ప్రజలకు ఇటువంటి నీరు సరఫరా చేస్తే ఆరోగ్యంగా ఉంటారని అవగాహన చేసుకున్నట్లు తెలిపారు. వెంట వచ్చిన బృందంతో అక్కడ ఉన్న శుద్ధి ప్లాంట్లను అన్ని కలియ తిరిగి లాబ్‌లో టెస్టింగ్ చేసే తీరును పరిశీలించారు. రాబోయే వర్షాకాలంలో ప్రజలకు నాణ్యమైన మంచినీటిని అందించడానికి దోహదపడనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, వార్డు సభ్యులు సూరిబాబు, పంకెన వార్డు సభ్యురాలు మేకల రాజక్క, దమ్మూర్ వెంకటేష్, మండలంలోని అన్ని గ్రామాల యువకులు, గ్రామ పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

-మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ



**కాటారం, జూన్ 18, ప్రభాతవార్త**

ప్రత్తి విత్తనాలు కొనుగోలు సమయంలో ఎవరైన డీలరు ఉద్దేశ్య పూర్వకంగా విత్తన డిమాండ్/బ్లాక్ మార్కెట్ సృష్టించి అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ ఆదివారం తెలిపారు. వెంటనే వ్యవసాయాధికారులను 7288894163 నంబర్‌ను సంప్రదించాలని వారు తెలిపారు. వెంటనే సదరు డీలరుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వ్యవసాయాధికారి రామకృష్ణ తెలిపారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
వరంగల్ fb.com/vaartha
PUBLISHED FROM WARANGAL, KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 139 పేజీలు : 8+16 వెల : 6.50

తమిళ నటుడు విజయ్ కొత్త రాజకీయ పార్టీ!
ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ రాకేష్ మాస్టర్ మృతి
5లో

# జెఇఇలో తెలుగు సత్తా

**అడ్వాన్స్‌డ్ (2023)లో ఆలిండియా టాపర్‌గా తెలంగాణ విద్యార్థి వావిలాల చిద్విలాస్ రెడ్డి**


**బాలికల్లో నాగభవ్యశ్రీ టాపర్**

**టాప్-10లో ఆరుగురు తెలుగు విద్యార్థులు**

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలను ప్రకటించిన ఐఐటి గువాహతి

**నేటి నుంచి జోసా రిజిస్ట్రేషన్లు ప్రారంభం**

**23 ఐఐటిల్లో 16,598 సీట్లకు కౌన్సెలింగ్**


వావిలాల చిద్విలాస్ రెడ్డి (ఫస్ట్ ర్యాంక్), రమేష్ సూర్య తేజ (2వ ర్యాంక్), బిక్కిన అభినవ్ చౌదరి (7వ ర్యాంక్)

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) అడ్వాన్స్‌డ్-2023 పలితాల్లో తెలుగు విద్యార్థులు ఈ సారి కూడా తమ సత్తా చాటారు. తెలంగాణకు చెందిన విద్యార్థి ఆలిండియా మొదటి ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి 360 మార్కులకు గానూ 341 మార్కులతో జేఈఈ అడ్వాన్స్‌డ్-2023 టాపర్‌గా నిలిచాడు. టాప్-10లో ఆరుగురు రెండుతెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ర్యాంక్‌లను సాధించారు. ఆలిండియా 1, 2, 5, 7, 9, 10 ర్యాంకులను సాధించారు. ఆలిండియా మొదటి ర్యాంక్‌ను తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూల్‌కు చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి సొంతం చేసుకోగా.. 2వ ర్యాంక్‌ను రమేష్ సూర్య తేజ, 5వ ర్యాంక్‌ను అడ్డగడ వెంకట శివరామ్, 7వ ర్యాంక్‌ను బిక్కిన అభినవ్ చౌదరి, 9వ ర్యాంక్‌ను నాగిరెడ్డి బాలాజీ రెడ్డి, 10వ ర్యాంక్‌ను యక్కంటి ఫణి వెంకట మనీందర్‌రెడ్డి ఉన్నారు. బాలికల కేటగిరీలో ఐఐటీ హైదరాబాద్ జోన్‌కి చెందిన నాయకంటి నాగ భవ్యశ్రీ టాపర్‌గా నిలిచింది. 360 మార్కులకు గానూ 298 మార్కులతో బాలికల్లో టాపర్‌గా నిలవగా.. ఆలిండియాలో 56వ ర్యాంక్‌ను సొంతం చేసుకుంది.

జేఈఈ అడ్వాన్స్‌డ్ -2023 ఫలితాలను ఐఐటీ గువహటి ఆదివారం ప్రకటించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో నేటి(సోమవారం) నుంచి ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే సాంకేతిక విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) కౌన్సెలింగ్‌ను ప్రారంభించనుంది. దేశంలోని 23 ఐఐటీల్లో, 32 ఎన్ఐటీలు, 26 ట్రిపుల్ ఐటీలు, మరో 38 కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే విద్యాసంస్థల్లో సీట్లను జోసా కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న జోసా కౌన్సెలింగ్ 38 రోజుల పాటు కొనసాగనుంది. సుమారు 40వేల వరకు సీట్లను భర్తీ ≫7






# ఎండ మంటల్లో జనం విలవిల

**తెలంగాణ, ఏపి సహా 10 రాష్ట్రాల్లో తీవ్రమైన వడగాడ్పులు**

గత మూడు రోజుల్లో 98 మంది మృతి

మరో మూడు రోజులు వేడిగాలులు అధికం, తెలంగాణలో ఆరెంజ్ అలర్ట్

ఎపిలో 45 డిగ్రీలు దాటుతున్న ఉష్ణోగ్రతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, న్యూఢిల్లీ / హైదరాబాద్,జూన్18:** దేశంలో మాడుపగిలేలా ఎండలు దంచి కొడుతున్నాయి. జూన్ మాసం సగం గడిచిపోయినా ఎండల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. ఎండలకు తోడువేడిగాలులు వీస్తున్నాయి. ఇలా దేశ వ్యాప్తంగా పలు జిల్లాల్లో కొన్ని రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాబోయే పది రోజుల్లో పది రాష్ట్రాల్లో వేడిగాలులు వీస్తాయని భారత వాతావరణశాఖ హెచ్చరించింది. ఉత్తరాదిన వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంది. ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లో అధిక ఉష్ణోగ్రతలకు అక్కడి ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గతమూడురోజుల్లోనే వడదెబ్బ కారణంగా అక్కడ 54 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక్క బలియా జిల్లాలోనే గడిచిన 24 గంటల వ్యవధిలో 34 మంది చనిపోవడం కలవరపెడుతోంది. మరోవైపు బిహార్‌లోనూ 44 మంది వడదెబ్బ కారణంగా చనిపోయినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. యూపీలోని అనేక ప్రాంతాల్లో కొన్నిరోజులుగా 40డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ముఖ్యంగా బలియా ≫7

# నిధుల వేటలో సర్కార్

ఈ నెలలో రూ.25 వేల కోట్లు సేకరణ

వివిధ శాఖల అధికారులకు లక్ష్యాలు

కొత్త, పాత పథకాలకు భారీగా నిధులు

వనరుల సమీకరణపై ఆర్థిక శాఖ దృష్టి



**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో రాష్ట్రంలో అమలు చేయబోతున్న కొత్త, ఇప్పటికే అమలు చేస్తున్న పాత పథకాల నిమిత్తం అవసరమైన నిధుల సేకరణపై తెలంగాణ సర్కార్ దృష్టి కేంద్రీకరించింది. దీనికి సంబంధించి వివిధ శాఖలపై వత్తిడి తెస్తోంది. ప్రధానంగా రిసోర్స్ మొబిలైజేషన్ కింద ఏర్పాటు అయిన మంత్రివర్గ ఉప సంఘం పలు శాఖలకు లక్ష్యాలను నిర్ధారిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాంగా వాటి ఈ నెల లక్ష్యం 25 వేల కోట్ల రూపాయల మేర రెవెన్యూను అదనంగా సమకూర్చాలని ఎక్సైజ్, రవాణా, వాణిజ్య పన్నులు, భూముల రిజిస్ట్రేషన్లు తదితర కీలకమైన శాఖలకు టార్గెట్లు ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికే నిధుల సమస్యను ఎదుర్కొంటున్న ప్రభుత్వం వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలును పెండింగ్‌లో ఉంచింది. అయితే ఎన్నికల తరుణంలో వీటిని అమలు చేయడం తప్పనిసరి అయింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. మరోపక్క ప్రతీ నెలా ఉద్యోగులకు వేతనాలు ఇచ్చేందుకు నెలాఖరు వస్తుందంటేనే ఆర్థిక శాఖ తారెత్తుతోంది. నిధులు ఎలా సమకూర్చాలా అని మల్లగుల్లాలు పడుతోంది. రాష్ట్ర ఖజానాకు నెల నెలా దాదాపు 11 వేల కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరుతుండగా, మరోపక్క ప్రతీ నెలా దాదాపు 3వేలకోట్ల రూపాయల వరకూ అప్పులు చేస్తోంది. ఈ విధంగా సేకరించిన నిధుల్లో ఎక్కువ భాగం ఉద్యోగులకు వేతనాలు, పెన్షన్లు, తెచ్చిన అప్పులకు సంబంధించిన కిస్తీలు, వాటికి వడ్డీలు తదితర వాటికే ఖర్చు చేయాల్సిన పరిస్థితి తప్పడం లేదు. ఇందులో భాగంగా ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు సుమారు 4 వేల కోట్ల రూపాయలు, తెచ్చిన అప్పులకు గాను వాటి కిస్తీలకు మరో 4,200 రూపాయలు, వాటి కయ్యే వడ్డీల కింద 1,900 రూపాయల చొప్పున చెల్లిస్తోంది. ఇక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే వార్షిక బడ్జెట్‌లో వివిధ పథకాలకు జరిపిన కేటాయింపులను ఖర్చు చేయాలని నిర్ణయించింది. అసెంబ్లీ ఎన్నికల నాటికి కీలకమైన కుల వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, దళిత బంధు, రైతు బంధు, గృహలక్ష్మి, గొర్రెల పంపిణీ, వ్యవసాయ రుణాల మాఫీ, కొత్త పెన్షన్ల మంజూరు, డబుల్ బెడ్ రూం ఇళ్లు తదితర పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు అవసరమైన నిధులను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సమకూర్చునేందుకు కసరత్తు చేయాలని భావిస్తోంది. అలాగే కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక సాగర్ తదితర సాగు నీటి ప్రాజెక్టుల పనులను కొంత వరకూ అయినా చేపట్టాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో ఇచ్చిన లక్ష రూపాయల వరకూ పంట రుణాల మాఫీ ఇప్పటి వరకూ పూర్తి చేయలేకపోయింది. ఇప్పటికే దీనిపై విమర్శలు ఎదుర్కొనాల్సి వస్తోంది.దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల లోపుగా పూర్తి చేయాలని ≫7



## దేశచరిత్రలో 'ఎమర్జెన్సీ' చీకటి యుగం

**మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,జూన్ 18:** దేశచరిత్రలో అత్యవసర పరిస్థితికాలం చీకటి యుగమని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి మద్దతిచ్చేవారిపై అకృత్యాలుజరిగాయని ఆయన గుర్తుచేసారు. ప్రతినెలా మూడో ఆదివారం నిర్వహించే మన్‌కీ బాత్ ఈసారి రెండో ఆదివారం నిర్వహించారు. అమెరికా, ఈజిప్టు దేశాల పర్యటన కారణంగా ఈ సారి ఒక వారం ముందుగానే మోడీ మన్‌కీబాత్ లో పాల్గొన్నారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లిలాంటిదని, ఇక్కడ రాజ్యాంగమే అత్యున్నతమైనదని, ప్రజాస్వామ్య విలువలు కలిగి ఉన్న ఈ దేశంలో ఎమర్జెన్సీ విధించిన జూన్25వ తేదీని మనంఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు. 1975 లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించిన సంగతి తెలిసిందే. ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే విషయంలో భారత్ పెంపొందించుకున్న సామర్థ్యాన్ని ప్రధానిమోడీ ప్రశంసించారు. ఇటీవలే బిపోర్‌జాయ్ ≫7

## వివేకా హత్య కేసు:
# విచారణకు హాజరైన అవినాష్

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి వరుసగా రెండవ రోజూ సిబిఐ విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ పొందిన తరువాత కోర్టు ఆదేశాల మేరకు ప్రతీ శనివారం ఆయన కోఠిలోని సిబిఐ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సి వుంది. ఇప్పటి వరకు వరుసగా 2వారాలు హాజరైన అవినాష్ 3వ శనివారమైన 17వ తేదీన ఉదయం పది గంటలకు హాజరై సాయంత్రం ఐదు గంటల వరకు విచారణకు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా వివేకా హత్య సమయంలో జరిగిన కొన్ని అను మానస్పద ఘటనలపై సిబిఐ అధికారులు ఆయనను ప్రశ్నించారు. దీని తరువాత ఆదివారం ఉదయం మరోసారి విచారణకు రావాలని ఆదేశించడంతో పాటు కొన్ని డాక్యుమెంట్లను తేవాలని కోరారు. సిబిఐ అధికారుల ఆదేశాల మేరకు అవినాష్ ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు సిబిఐకార్యాలయానికి వచ్చి అధికారులుకోరిన డాక్యుమెంట్లను అందజేశారు. ఆదివారం ఆయన 20 నిమిషాల పాటు సిబిఐ కార్యాలయంలో వుండి వెళ్లిపోయారు.

## ఎమ్మెల్యేలు జనార్ధన్ రెడ్డి, శేఖర్ రెడ్డిలకు ఐటి నోటీసులు

రేపు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎంఎల్ఎలు మర్రి జనార్ధన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డిలకు ఐటి శాఖ తాఖీదులు జారీ చేసింది. వీరి ఇళ్లు, కార్యాలయాల లో గడచిన మూడు రోజులుగా ఐటి సోదాలు జరగడం తెలిసిందే. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పత్రాలను ఆ విభాగం అధికారులు జప్తు చేయడం విదిత మే. దీనిపై మరింతగా విచారించేందుకు ఇద్దరు ఎంఎల్ఎలు ఈ నెల 20వ తేదీన ఐటి శాఖ కార్యాలయంలో విచారణకు రావాలని ఆ విభాగం అధికారులు ఆదివారం నాడు నోటీ సులు ఇచ్చారు. వీరిద్దరితో పాటు ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డికి కూడా ఐటి శాఖ తాఖీదులు జారీ చేసిందని తెలిసింది.

# చౌదరి వెనుక ఇంకెందరు?

**విచారణలో టాలీవుడ్ డ్రగ్స్ లింకులు కదిలేనా?**

2017 తరహాలో అందరికి క్లీన్‌చిట్ ఇచ్చేస్తారా?

**పోలీసు కస్టడీపై నేడు వెలువడనున్న తీర్పు**



**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** టాలీవుడ్ నిర్మాత సుంకర కృష్ణప్రసాద్ (ఎస్‌కెపి చౌదరి) చౌదరి కొకైన్‌తో పట్టుబడడం తెలుగు సినీ రంగంలో మాదకద్రవ్యాల అం శం మరోసారి తెరపైకి వచ్చింది. బహుభాష నటుడు రజనీకాంత్‌తో చౌదరి కబాలి అనే సినిమా, మహేష్ బాబు, వెంకటేష్‌లతో సీతమ్మవాకిట్లో సిరమల్లె పువ్వు సహా తెలుగు, తమిళంలో పలు సినిమాలు నిర్మించిన చౌదరి ఐదు రోజుల క్రితం శివార్లలోని కిస్మత్‌పూర్‌లో 82.75 గ్రాముల కొకైన్‌తో పట్టుబడడం తెలిసిందే. ఈ కేసులో అంతర్జాతీయ వాంటెడ్ డ్రగ్స్ స్మగ్లర్ నైజీరియన్ పెటిట్ ఇబుజర్ అలియాస్ గాబ్రియల్ కూడా నిందితుడుగా వుండడం విదితమే. గాబ్రియల్ సహాయంతో గోవాలో పబ్ ను ప్రారంభించి అక్కడ తెలుగుతో పాటు తమిళ సినీ రంగాలకు చెందిన ప్రముఖులకు చౌదరి వీకెండ్ పార్టీలు ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలను అందించే వాడని పోలీ సులు తేల్చారు. చౌదరి వాట్సాప్ కాల్ డేటాలో టాలీవుడ్‌కు చెందిన అనేక మంది వుండడం, వీరిలో చాలా మంది మాదకద్రవ్యాలు వాడినట్లు వుండడంతో దీనిపై పో లీసులు ఇప్పుడు దృష్టి సారించారు. మామూలుగా అయితే చౌదరి అరెస్టు చిన్న విషయం. అయితే ఇతను పట్టుబడేందుకు ముందు పోలీసులు పెద్ద కసరత్తులు చేయడం గమనార్హం. అంతకు ముందు పట్టుబడిన రాకేష్ అనే డ్రగ్స్ స్మగ్లర్‌ను, అతని కాల్ డేటాను పరిశీలిస్తే చౌదరి బండారం రట్టయ్యింది. దీంతో చౌదరిపై నిఘా వుంచిన సై బరాబాద్ పోలీసులు పక్కాగా వ్యవహరించి ఈ నెల 14వ తేదీన కారులో కొకైన్ సహా వుండగా పట్టుకున్నారు. అనంతరం అతని వద్ద నాలుగు సెల్‌ఫోన్లు రెండు లక్షల రూపాయలకు పైగా నగదు జప్తు చేశారు. దీని తరువాత చౌదరి వద్ద లభించిన నాలుగు సెల్‌ఫోన్లలోని సమాచారాన్ని వెలికితీయగా ఇందులో తెలుగు సినీ రంగానికి చె ందిన అనేక మంది పేర్లు వుండడం సంచలనం రేపింది. ఈ కేసులో చౌదరిని మరింతగా విచారించేందుకు వారం రోజుల పాటు కస్టడీలోకి ఇవ్వాలని ఈ కేసును విచారిస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు స్థానిక కోర్టులో ఈ నెల 16వ తేదీన పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్‌ను చౌదరి తరపు న్యాయవాది వ్యతిరేకించారు. ఇరువర్గాల వాదనలు విన్నకోర్టు చౌదరిని పోలీసు కస్టడీకి ఇచ్చే విషయమై సోమవారం తీర్పును వెలువరించనుంది. చౌదరికి కస్టడీకి ఇచ్చే అవకాశాలున్నాయని పో లీసులు ధీమాగా వున్నారు. ఒకవేళ అతన్ని కోర్టు కస్టడీకి ఇస్తే మాదకద్రవ్యాల కేసులో మరింత సమాచారం వెలుగుచూసే వీలుండడంతో పాటు ఇంకొందరు అరెస్టయ్యే అవకాశం కూడా వుంది. దీంతో చౌదరి డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఎంత మందికి లింకు వుందనేది తేలిపోనుంది. ఇప్పటి వరకు వున్న సమాచారం ప్రకారం చౌదరి సె ల్‌ఫోన్‌లో డ్రగ్స్‌కు సంబంధించి 20 మంది వరకు వాట్సాప్ చాటింగ్ చేసినట్లుగా పోలీసులకు సమాచారం అందినట్లుగా తెలిసింది. వీరికి సిఆర్‌పిసి 51 కింద నోటీసులు జారీ చేసి, ఆనక విచారణకు పిలిచి వారి నుంచి మరింత సమాచారం సేకరించాలని పోలీసులు భావిస్తున్నారు. ఇదే సమయంలో చౌదరిని కస్టడీలోకి ≫7

# కెసిఆర్ బహిరంగ చర్చకు సిద్ధమా?

తెలంగాణ అప్పులు, హామీలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా?: కరీంనగర్‌లో బండి సంజయ్



**కరీంనగర్ ప్రభాతవార్త:** మహాజనసంపర్క్ అభియాన్‌లో భాగంగా బండి సంజయ్ కుమార్ ఈ రోజు కరీంనగర్‌కు వచ్చారు. పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావుతో కలిసి ఉదయం ఆర్టీసీ కాలనీలో డాక్టర్ లక్ష్మణ్ ఇంటికి వెళ్ళి నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలనపై రూపొందించన పుస్తకాని ్న బహుకరించారు. అక్కడి నుండి కరీంనగర్ రూరల్ మండలంలోని బద్దిపల్లి గ్రామ శివారు ప్రాంతంలో బీజేపీ కార్యకర్తలతో బండి సంజయ్ టిఫిన్ బైఠక్ సమావేశంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు రూ. 5 లక్షల కోట్ల నిధులిచ్చామని మేం లెక్కలతో సహ వివరించాం. దీనిపై చర్చకు సిద్ధమా? నేను సవాల్ చేస్తున్నా.. చర్చకు బీజేపీ వచ్చేందుకు సిద్ధం. మీకు దమ్ముంటే తెలంగాణ అభివృద్ధి కోసం ఎన్ని నిధులు ఖర్చు చేశారు. ఎంత అప్పు చేశారు. అనే అంశంపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధమా? ఇదంతా కేసీఆర్ కుట్ర ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను లేపాలని చూస్తున్నాడు. మోదీ దోస్త్ అని చెబుతున్నారు. మోదీ అంటేనే గజగజ వణుకుతున్నాడు. ఆయన హైదరాబాద్ వస్తేనే రాకుండా పారిపోయిన వ్యక్తికి దోస్త్ ఎట్లా అవుతాడని ఆయన ప్రశ్నించారు? ఈ సమావేశంలో సీనియర్ నేతలు బాస సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళ రమేష్ పాల్గొన్నారు.

# పాతబస్తీలో కాల్పులు

**హైదరాబాద్ (చార్మినార్), జూన్ 18 ప్రభాతవార్త:** హైదరాబాద్ పాతబస్తీలో అర్ధరాత్రి గాలిలోకి కాల్పులు జరిపిన ఓ న్యాయవాదితో పాటు అతని కుటుంబ సభ్యులను మీర్‌చౌక్ పోలీసులు అరెస్ట్ చేశారు.కొనుగోలు చేసిన ఇంట్లోకి కొనుగోలుదారులను వెళ్ల నీయకుండ అడ్డు తగులుతూ వారిని బెదిరించి గాలిలోకి కాల్పులకు దిగి ఓ న్యాయవాది స్థానికులను భయభ్రాంతులకు గురి చేసిన సంఘటన మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.మీర్‌చౌక్ ≫7

మల్కపేట జలాశయం
## రెండో పంపు ట్రయల్ రన్ సక్సెస్

**మంత్రి కెటిఆర్, కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం**

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 18, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మల్కపేట రిజర్వాయర్ రెండో ట్రయల్ రన్ విజయవంతమైంది. ఆదివారం వేకువ జామున ఉదయం 12.40 గంటల నుంచి 01.40 గంటల వరకు ట్రయల్ రన్ నిర్వహించారు. గంట పాటు ట్రయల్ రన్ నిరంతరాయంగా సాగింది. ట్రయల్ రన్ జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకున్నారు. మల్కపేట రిజర్వాయర్ రెండో ట్రయల్ రన్ విజయవంతం కావడం పట్ల ≫7




# టిజెఎస్‌ను విలీనం చేయం

**రాజకీయాలను కెసిఆర్ కార్పొరేటీకరణ చేశారు**

**నిరంతరం పోరాటాలు కొనసాగుతాయి..**

**తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం**



**హైదరాబాద్, జూన్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ జన సమితి పార్టీని ఏ పార్టీలో విలీనం చేయమని ప్రజాస్వామ్యం తెలంగాణ కోసం నిలబడి కనబడుతామని ఆ పార్టీ అధ్యక్షులు ప్రొ.కోదండరాం అన్నారు.రాజకీయాలను సిఎం కెసిఆర్ పూర్తిగా కార్పొరేటీకరణ చేశారంటూ మండిపడ్డారు. సూర్యాపేటలో జరిగిన తెలంగాణ జన సమితి మూడో ప్లీనరీలో మరోసారి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన కోదండరాం అధ్యక్షతన ఆదివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం మీడియాతో ≫7

# బిజెపి పాలనలోనే దేశంలో అభివృద్ధి



ఆదివారం జహీరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల

● కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

**జహీరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ హయాంలోనే భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధితో దూసుకుపోతోందని కేంద్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రూపాల మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయని పనులను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసి చూపించారన్నారు. దేశంలోని పలు జిల్లాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉండ అభివృద్ధికి నోచుకోలేకపోతున్నారని, అలాంటి జిల్లాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నిధులు విడుదల చేసి అభివృద్ధి వైపు పయనించేలా కృషి చేస్తోందన్నారు. వి బ్రాండ్ సరిహద్దు జిల్లాల గ్రామాలను ప్రభుత్వం ప్రత్యేక దత్తత తీసుకుని మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చేసేందుకు మంత్రులను నియమించినట్లు పేర్కొన్నారు. సబ్కా సాథ్ సబ్‌కా వికాస్ నినాదంతో దేశంలోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూస్తూ అభివృద్ధి పరుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. 14 ఫైనాన్స్ కమీషన్ ద్వార దేవంలోని రెండన్నర లక్షల గ్రామాలకు నేరుగా గ్రామ పంచాయితీ ఖాతాల్లోకి నిధులను జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 30వేల గ్రామ పంచాయితీ భవనాలను నిర్మించినట్లు గుర్తు చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వార దేశంలోని 12కోట్ల మరుగుదొడ్లను నిర్మించినట్లు తెలిపారు. కేంద్ర జలమిషన్ ద్వార దేశంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలకు నీరు అందిస్తున్నామన్నారు. పిఎం కిసాన్ యోజన ద్వార రెండున్నర లక్షల కోట్లతో 11 కోట్ల మంది రైతులకు ఆర్థిక సహాయం అందించామన్నారు. రైతులకు సబ్సిడీపై ఎరువులను అందిస్తున్నట్లు వివరించారు. జన్ ధన్ పథకం ద్వారా 49 కోట్ల మందికి జీరో అకౌంట్‌లను తెరిపించామని, ఈ ఖాతాల్లో ప్రజలు రెండు లక్షల కోట్ల మేరకు ఫిక్స్ డిపాజిట్ చేశారన్నారు. జి 20 దేశాల సమావేశం బారత దేశంలో నిర్వహిస్తున్నామని, సమావేశాలు మనదేశంలో జరగడం ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతిని ప్రధాన నరేంద్ర మోడీ విస్తరించాలని కొనియాడారు. మేకిన్ ఇండియా కార్యక్రమం ద్వార స్మార్ట్ ఫోన్ అన్ని రకాల పరిశ్రమలు భారత దేశంలోలోనే స్థాపించి ఇతర దేశాలకు వస్తువులను ఎగుమతి చేస్తున్నామని వివరించారు. గతంలో విదేశాల సహాయంతో ఉపగ్రహాలను కక్షలోకి ప్రవేశపెట్టే వారని, ప్రస్తుతం మన దేశమే ఇతర దేశాలకు ఉపగ్రహాలను మన దేశం నుంచి కక్షలోకి పంపుతున్నామని, ఈ ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. జహీరాబాద్ పట్టణానికి చెందిన వివిధ రంగాలకు చెందిన మేదావులతో కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల సమావేశం అయ్యారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, పార్లమెంట్ ప్రభహరి బద్దం మైపాల్‌రెడ్డి, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్‌రెడ్డి, అరుణతార , బిజెపి రాష్ట్ర అధికారి ప్రతినిధి జె సంగప్ప, రచనరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రాజనర్సింహా, జిల్లా అధికార ప్రతినిధి చింతల్ ఘట్ సుధీర్‌కుమార్, జిల్లా కార్యదర్శి నౌబాద్ జగన్, నాయకులు రమేష్‌రెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో సమాన మార్కులొస్తే ఫిజిక్స్‌కే తొలిప్రాధాన్యం

### ర్యాంకుల నిర్ధారణ నిబంధనల్లో మార్పులు

### వచ్చే యేడాది నుంచి అమలు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** ఎంబీబీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యూజీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. నీట్‌లో సమాన మార్కులు వచ్చిన విద్యార్థులకు ర్యాంకులను ఫైనల్ చేసే ప్రక్రియలో జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) మార్పులు చేయనుంది. సబ్జెక్టుల వారీగా ఇప్పటి రకు ఇస్తున్న ప్రాధాన్యాల క్రమాన్ని సవరించాలని ఎన్ఎంసీ నిర్ణయించింది. నీట్‌లో సమాన మార్కులు సాధించిన విద్యార్థుల్లో ఇకపై భౌతికశాస్త్రంలో ఎవరికి ఎక్కువ మార్కులు వస్తాయో వారికి ర్యాంకుల కేటాయింపులో ప్రాధాన్యం ఉంటుంది. ఫిజిక్స్‌లో కూడా సమాన మార్కులు వస్తే రసాయనశాస్త్రం (కెమిస్ట్రీ)లో మార్కులను, అప్పటికీ ఫలితం తేలకపోతే అప్పుడు జీవశాస్త్రం మార్కులను పోలుస్తారు. మూడు సబ్జెక్టుల్లోనూ సమాన మార్కులు ఉంటే కంప్యూటరీకరణ లాటరీ పద్ధతిలో మెరిట్ ర్యాంకును ఖరారు చేస్తారు. ర్యాంకు నిర్ధారణలో మానవ ప్రమేయాన్ని తగ్గించాలని ఎన్ఎంసీ నిర్ణయించింది. నీట్‌లో సమాన మార్కులు సాధించిన అభ్యర్థుల విషయంలో ఇప్పటి వరకు తొలుత బయాలజీ, తరువాత కెమిస్ట్రీ చివరిగా ఫిజిక్స్ మార్కులను పోల్చి చూసేవారు. అప్పటికీ ఫలితం తేలకపోతే విద్యార్థి పుట్టిన తేదిని బట్టి వయసులో పెద్దవారికి మెరుగైన ర్యాంకును ఖరారు చేసేవారు. తాజా సవరణ విధివిధానాలను ఇటీవల జారీ చేసిన గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్స్-2023లో పేర్కొన్నారు. నూతన నిబంధనలు వచ్చే యేడాది నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉంది. అంటే 2024-25 విద్యా సంవత్సరం నుంచి అమలులోకి రానుంది. ఇందుకు సంబంధించిన తుది నిర్ణయాన్ని ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, జాతీయ వైద్య మండలి తీసుకుంటాయని కేంద్ర అధికార వెల్లడించాయి.

## గోవుల అక్రమ రవాణాను అడ్డుకోవాలి

### సిఎం, డిజిపిలకు ఎమ్మెల్యే రాజాసింగ్ వినతి

**హైదరాబాద్ (గోషామహల్), జూన్ 18, ప్రభాతవార్త:** రాబోయే బక్రీదుకు గోవుల అక్రమ రవాణాకు తెలంగాణ పోలీసులే సహకరిస్తున్నారని గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ ఆరోపించారు. గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ సోషల్ మీడి యాలో విడుదల చేసిన వీడియో వైరల్‌గా మారింది. ఈ నెల 27న జరిగే బక్రీద్ పండుగ వేళ గోవులను కోతకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని ఆవేదన లోనయ్యారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు కూడా ప్రభుత్వం ఎందుకు అమలుచేయడం లేదని రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మేకలు, గొర్రెలు కొనుకుని బక్రీద్ సంబరాలు చేసుకుంటే ఇబ్బంది లేదన్నారు. కసాయి ప్రభుత్వం గోవుల రక్షణకు చర్యలు చేపట్టడం లేదన్నారు. ఎక్కడా చెక్‌పోస్టులు కూడా ఏర్పాటు చేయ లేదన్నారు. ప్రభుత్వానికి చేతకాకపోతే తామే రంగంలో దిగి ఆవులను, దూడలను రక్షిస్తామన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి కెసిఆర్, డిజిపి అంజనీకుమార్‌లకు విన్నవిస్తున్నట్లు తెలిపారు. మతపరమైన గొడవలు జరిగితే అందుకు పూర్తిబాధ్యత ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

## 'వృత్తి కులాలకు ఆర్థిక సహాయం' దరఖాస్తు గడువు పెంచాలి

### బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగులకు తమ్మినేని లేఖ

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వృత్తి కులాలకు ఆర్థిక సాయం పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు ఆదివారం లేఖ రాశారు. బీసీ కులాల వారికి వృత్తుల ఆధునీకరణ, పనిముట్లు, ముడి సరుకుల కొనుగోలు కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలన్న ప్రభుత్వం నిర్ణయం అభినందనీయమన్నారు. ఆర్థిక సాయం కోసం జూన్ 6వ తేదిన జీవో జారీ చేసి జూన్ 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరటం సరికాదు గుర్తు చేశారు. దరఖాస్తు సమయంలో కులం, ఆదాయం, నివాస ధృవపత్రం, ఆధార్, రేషన్ కార్డు జతపరచాలని ఉంది. ఆదాయ పత్రాల కోసం చేసుకున్న పేదలు మండల కేంద్రాల చుట్టూ రోజుల తరబడి పడిగాపులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందని తమ్మినేని తెలిపారు. మీ సేవా కేంద్రాల్లో కూడా జనం క్యూ కడుతున్నారని సర్టిఫికెట్స్ జారీ చేయడంలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. దీంతో వెబ్‌సైట్ ఓపెనింగ్‌లో సమస్యలు ఉంటున్నాయని చెప్పారు. కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం ఇవ్వకపోవడం కూడా సమస్యగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తు చేసుకోవడానికి గడువును జూన్ నెలాఖరు వరకు పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

**పేదలు, మహిళలను వెంటనే విడుదల చేయాలి: తమ్మినేని**

హయత్‌నగర్ మండలం సాయినగర్‌లోని ప్రభుత్వ భూమిలో ఇంటిస్థలం కోసం పోరాడుతున్న పేదలపై పోలీసులు విచక్షణ రహితంగా లాఠీ చార్జి చేయడంతో పాటు వారిని అరెస్టు చేసి అర్ధరాత్రి జైలుకు పంపడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్రంగా ఖండించారు. వెంటనే వారందరిని బేషరతుగా విడుదల చేయాలని తమ్మినేని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## జెఇఇ అడ్వాన్స్‌డ్ -2023 శ్రీచైతన్య సంచలన విజయం

### ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1, 2, 3, 4, 7 ర్యాంక్‌లు సొంతం

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** శ్రీచైతన్య విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 1వ ర్యాంక్ వావిలాల చిద్విలాస్ రెడ్డి, ఆలిండియా 2వ ర్యాంక్ రమేష్ సూర్య తేజ, ఆలిండియా 3వ ర్యాంక్ కర్ల రిషి, ఆలిండియా 4వ ర్యాంక్ రాఘవ్ గోయల్, ఆలిండియా 7వ ర్యాంక్ బి అభినవ్ చౌదరి సాధించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్-10లోపు 5(తెలుగు రాష్ట్రాల్లో మరే ఇతర విద్యాసంస్థలకు రాలేదు), టాప్100లోపు 32 ర్యాంకులు, టాప్ 1000 లోపు 181 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్య విద్యార్థులవే. ఈ సారి ఐఐటీల్లో మొదటి వరుసతోపాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం వాటా శ్రీచైతన్యదేనని నిరూపించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండర్ డైరక్టర్ సుష్మ మాట్లాడుతూ దేశంలో నిష్ణుతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితర సాధ్యమైన ప్రోగ్రామ్‌లు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్ తో ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అందువల్లే ఐఐటీ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బిఎస్‌రావు అభినందించారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్-2023లో

## కెకెఆర్ గౌతమ్ పూర్వవిద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** ఆదివారం విడుదల అయిన జేఈఈ అడ్వాన్స్‌డ్-2023 ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఓపెనన కేటగిరిలో మొదటి 100 లోపు 4 ర్యాంకులు సాధించారు. వి ధీరజ్ సాత్విక్ రెడ్డి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 38వ ర్యాంక్, డి ఫణీంద్రనాదరెడ్డి 65వ ర్యాంక్, ఎన్ ధర్మతేజ రెడ్డి 81 ర్యాంక్, ఎన్ ప్రిన్స్‌బ్రహ్మాం రెడ్డి 97వ ర్యాంకులు సాధించారు. ఇంతేకాకు మొదటి 100లోపు వివిధ కేటగిరిల్లో 5, 16, 17, 25, 28, 31, 36, 37, 53, 54, 57, 59, 65, 72, 79, 81, 86, 89, 97 వంటి ర్యాంకులు 21 ర్యాంకులు సాధించడం గమనార్హం. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థయాజమాన్యం అభినందనలు తెలిపారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్-2023లో బాలికల ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌తో నారాయణ ఆల్‌టైమ్ రికార్డు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఇఇ) అడ్వాన్స్‌డ్-2023 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఓపెన్ కేటగిరీలో బాలికల విభాగంలో ఎన్ నాగభవ్యశ్రీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్తఓపాటు ఓపెన్ కేటగిరీలో బాలాజీ రెడ్డి నాగిరెడ్డి 9వ ర్యాంక్, ఉజ్వల్ శంకర్ 11వ ర్యాంక్, యువరాజ్ గుప్తా 13వ ర్యాంక్, చైతన్య మహేస్ 15వ ర్యాంక్, సమీర్ అరవింద్ పాటిల్ 20వ ర్యాంక్‌లతోపాటు 22, 25, 26, 28, 33, 34, 35, 37, 43, 44, 45, 46, 47, 56, 58, 61, 69, 71, 72, 78, 87, 90, 93, 99 వంటి టాప్ 100లోపు 29 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరిల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 1, 1, 1, 2, 2, 3, 4, 4, 5, 6, 8, 8, 9, 10, 11 వంటి 11 లోపు 15 ర్యాంకులు, 100 లోపు 106 ర్యాంకులను కైవసం చేసుకుని ఐఐటీ ఆశయాలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, సాటిరారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 1,80,000 మంది విద్యార్థులు పోటీ పడిన ఈ పరీక్ష ఫలితాలోలన అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష విధానం ఆన్‌లైన్ ప్రక్రియలో నిర్వహించినప్పటికీ, నారాయణ వినూత్నంగా రూపొందించిన ప్రణాళిక, వారాంతపు టాపిక్‌వైజ్, క్యుములేటీవ్, సెమీగ్రాండ్ మోడల్ మరియు గ్రాండ్ మోడల్ ఆన్‌లైన్, ఆన్‌లైన్ మాక్ పరీక్షలు, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, ఆన్‌లైన్ పరీక్షలకు అనుగుణంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ వలనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభాపాతవాలను ప్రదర్శించగలిగారని చెప్పారు. మారు తున్న విద్యా విధానాలకు అనుగు ణంగా మైక్రోషెడ్యూల్స్, వీక్లీ టెస్ట్‌ల నిర్వహణలో నిరంతరం మార్పులు చేసుకుంటూ ఇంతటి ఘన విజయానికి కారణమని తెలిపారు. ఈ అద్భుత ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి విద్యా సంస్థల డైరక్టర్ పి సింధూర నారాయణ మరియు శరణి నారాయణ అభినందనలు తెలియజేశారు.



## రూ.లక్ష సాయం కోసం వృత్తిదార్ల ఇక్కట్లు

### తహశీల్దారు, మీసేవా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతులకు చెందిన వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం మంజూరుకు సంబంధించి దరఖాస్తులు కుప్పలుతెప్పలుగా వస్తున్నాయి. ఇదే సమయంలో ఇందుకు అవసరమైన కుల, ఆదాయ ధృవ పత్రాల కోసం వృతిదార్లు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లోనూ తహశీల్దార్ కార్యాల యాలతోపాటు, మీ సేవా కేంద్రాలు దరఖాస్తుదారులతో కిటకిటలాడుతున్నాయి. దీనికి తగినట్లుగా సర్వర్లు పనిచేయక దరఖాస్తుల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఒక పక్క ధృవ పత్రాలు రాక, మరోపక్క ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 20 చివరి తేదీ కావడంతో రాత్రి, పగలు తహశీల్దారు కార్యాలయాల వద్ద లబ్దిదారులు పడిగాపులు పడుతున్నారు. ఈ పత్రాల కోసం వారాల తరబడి తహశీల్దారు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నా నేరుగా అధికారులను కలిస్తే తప్ప ధృవీకరణ పరత్రాలు ఇవ్వడం లేదని పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఆర్థిక సాయానికి దరఖాస్తు చేసుకునే గడువు ముగిసే తేదీ దగ్గర పడుతున్న తరుణంలో ధృవీకరణ పత్రాల కోసం వేలాది మంది వృత్తిదారులు ఆందోళన చెందుతున్నారు. ధృవీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారని పలువురు వాపోతున్నారు. కాగా దరఖాస్తు తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో వృత్తిదారులు వత్తిడి లోనవుతున్నారు. దీంతో తహశీల్దారు కార్యాలయాల్లో సిబ్బందితో వాగ్వావాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ తహశీల్దారు కా ర్యాలయాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలని వృత్తిదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీలను చేపట్టాలి

### పిఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

### బహుజన టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి





**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) డిమాండ్ చేసింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నష్టం జరగకుండా ఉండేలాగ వెంటనే నూతన పీఆర్‌సీ ఏర్పాటు చేయాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్పదర్శి చైతన్య ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో జరిగిందని ఆయన తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించినట్టు తెలిపారు. సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు చెప్పారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదలీలకు సంబంధించిన కోర్టులో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సమస్యను పరిష్కరించి కోర్టులోని అంశాలను రాజీ సూత్రంతో పరిష్కరించి ఉపాధ్యాయులకు ప్రయోజనం కలిగేలా చూడాలన్నారు. సంవత్సరల తరబడి ఉన్న ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలన్నారు. జులై నెలతో పీఆర్‌సీ గడువు ముగుస్తున్నందున వెంటనే పీఆర్‌సీ కమిటీని 20 శాతం ఐఆర్‌తో ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానం చేసినట్టు చెప్పారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలను తీసుకోవల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించి మంచి విద్యా సంవత్సరాన్ని అందించేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## గాలిలో కోటలు నిర్మిస్తున్న కాంగ్రెస్ నేతలు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేం ఏం జరుగుతుందో ట్రైలర్‌లోనే కనిపిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఈ మేరకు ట్వీట్ చేశారు. తెలంగాణలో జరిగిన ఉప ఎన్నికలు, జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన విషయం మరిచిపోయి, ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నేతలు పగటి కలలు కంటున్నారన్నారు. క్రైమ్, కరప్షన్, టిపిసిసి కళంకిత రాజకీయ నాయకులు గాలిలో కోటలు నిర్మిస్తున్నారని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చూస్తున్నామన్నారు. అక్కడ వారు హిందువులపై మతమార్పిడి నిరోధక చట్టాన్ని రద్దు చేశారన్నారు. హెడ్గేవార్, సావర్కర్ చరిత్రలను పాఠ్యపుస్తకాల్లో తీసేసి ఓసామా బిన్ లాడెన్, కసబ్ లాంటి ఉగ్రవాదులపై చాప్టర్ చెబుతారా అంటూ ప్రశ్నించారు. కర్ణాటకలో కాంగ్రెస్ బియ్యం పంపిణీ పథకం లోపభూయిష్టంగా ఉందన్నారు. తెలంగాణలో పెన్షన్లు, ధరణి, సంక్షేమ పథకాలపై అనిశ్చితి ఏర్పడిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాకుంటే సంక్షేమ పథకాలు రావని కెసిఆర్ చెబుతూ ప్రజల్ల అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాగానే సామాజిక భద్రత పథకాలను కొనసాగిస్తామన్నారు. అన్ని లోపాలను సరిదిద్ది, రాజకీయ నాయకులను వారి కుటుంబాలకు కాకుండా ప్రజలకు మాత్రమే ఉపయోగించేలా వాటిని మరింత మెరుగుపరుస్తామన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

## రాష్ట్రంలో క్రీడలను నిర్లక్ష్యం చేస్తోన్న సిఎం

### ఎల్‌బి స్టేడియాన్ని పార్టీ కార్యక్రమాలకు వినియోగిస్తే నిరాహారదీక్ష చేస్తా: విహెచ్

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 18, ప్రభాతవార్త:** క్రీడా మైదానాలను సిఎం కెసి ఆర్ తన పార్టీ కార్యక్రమాలకు ఉపయోగించుకుంటూ క్రీడల పట్ల, క్రీడా మైదానాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఉమ్మడి రాష్ట్ర క్రీడల శాఖ మాజీమంత్రి, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు ఆరోపించారు. నగరంలోని ఎల్‌బి స్టేడియంను 9 సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాలకు వినియోగించుకోవడంతో క్రీడాకారుల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడిందని విచారం వ్యక్తం చేశారు. ఆదివారం ఫతేమైదాన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరోకసారి ఎల్‌బి స్టేడియంను కెసిఆర్ సొంత పార్టీ కార్యక్రమాలకు వినియోగిస్తే సహించేదిలేదని, తాను నిరాహారదీక్షకు పూనుకుంటానని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా జరిగే వివిధ కార్యక్రమాల్లో క్రీడలకు ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదు. అసలు క్రీడల ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఏర్పాటు చేసిన కెసిఆర్ జిల్లా కేంద్రాల్లో క్రీడల అభివృద్ధి కార్యాలయాలే లేవని ఆరోపించారు. స్పోర్ట్స్ కోటాలో క్రీడాకారులకు రిజ ర్వేషన్‌లను అమలు చేయడంలేదని, ఆనేక క్రీడామైదానాలు కబ్జాలకు గురయ్యా యని వి.హనుమంతరావు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ క్రీడల అభివృద్ధి కోసం ఎంతోకృషి చేసిందని ఆయన వివరించారు. రాజీవ్‌గాంధీ 18 సంవత్సరాల యువతకు ఓటుహక్కు కల్పించారని గుర్తుచేశారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని, తాను ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ సహకారంతో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌గౌడ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణకు హరితహారం



### తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

### రాష్ట్రంలో 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం

### రూ.700కోట్లతో 179 చోట్ల అర్బన్ ఫారెస్టుల ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమమే కాకుండా భవిష్యత్తు తరాలకు మరేదైనా చేద్దాం అనే ఆలోచనతో ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణాకు హరితహారం కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. భవిష్యత్తు తరాలకు, భూగోళాన్ని పరిరక్షించడం, పర్యావరణ పరంగా సుస్థిర అభివృద్ధిని చేయడమే ఒక మార్గం. వాతావరణ సమతుల్యం ఉండాలంటే 33శాతం పచ్చదనం తప్పనిసరి. పెరుగుతున్న జనాభాతో అవసరాలు పెరిగి అడవులు కనుమరుగు అవుతున్నాయి. దానితో వాతావరణంలో మార్పులు వచ్చి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వర్షపాతం తగ్గిపోతుంది. ఓజోన్ పొర క్షిణించిపోతుంది. వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని వాటి ప్రభావాలను తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికతో ప్రతిష్టాత్మక తెలంగాణాకు హరితహారం కార్యక్రమాన్ని 2015లో శ్రీకారం చుట్టింది. తెలంగాణలో అటవీ విస్తీర్ణ 24శాతం 33శాతంకు పెంచే లక్ష్యం తెలంగాణ ప్రభుత్వం 2015-16లో తెలంగాణాకు హరితహారం కార్యక్రమానికి అంకురార్పన చేసింది. కేవలం ప్రభుత్వ పరంగానే కాకుండా ప్రజలను, రైతులకు భాగస్వాములను చేసి ఒక ప్రజా ఉద్యమంలా మలచి ముందుకు నడుపుతుంది. హరితహారంలో రాష్ట్రంలో మొత్తం 230 కోట్లు మొక్కలు నాటలనే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. చైనా, బ్రెజిల్ తరువాత పచ్చదనాన్ని పెంచడంలో అతిపెద్ద మానవ ప్రయత్నంగా ఖ్యాతికెక్కింది. ఈ కార్యక్రమంలో చేపట్టడంలో పర్యావరణ సమతుల్య కాపాడుకోవడంతో పాటు జీవనోపాది కల్పన, మంచి వర్షపాతం నమోదు అవుతుంది. ప్రతి గ్రామంలో చెట్ల పెంపకాన్ని తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం చట్టం చేసింది. ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసి, మొక్కలను నాటి వాటిని రక్షించి, గ్రామంలో పచ్చదనాన్ని పెంచి, పరిశుభ్రతను కాపాడాలని ఆ చట్టంలో పేర్కొన్నారు. సర్పంచ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు హరిత రక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. జియో ట్యాగింగ్ ద్వారా మొక్కలను పర్యవేక్షిస్తారు. అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్, సంస్తాగత ప్లాంటేషన్, హోమ్ స్టెడ్ ప్లాంటేషన్, ఆగ్రో ఫారెస్ట్రీ ప్లాంటేషన్ పేరుతో మొక్కలు పెద్ద సంఖ్యలో నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇటీవల సవరించిన పంచాయతీరాజ్ చట్టం 2018, మున్సిపల్ చట్టం 2019లో పర్యావరణ సముత్యల కాపాడేందుకు ప్రభుత్వం బడ్జెట్‌లో 10శాతం గ్రీన్ బడ్జెట్‌గా కేటాయించి పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత తొమ్మిదేళ్లలో రికార్డు స్థాయిలో 273 కోట్ల మొక్కలను నాటడం జరిగింది. 2015-16లో తెలంగాణలో అటవీ విస్తీర్ణం 19,854 చదరపు కిలోమీటర్లు ఉండగా, 2023 నాటికి అది 26,969 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా నివేదికలో తెలంగాణకు హరితహారం కార్యక్రమం ఫలితంగా రాష్ట్రంలో 7.70శాతం పెరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఒక నర్సరీతో పాటు 19,472 పల్లె ప్రకృతి వనాలు, 2275 భృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. రహదారులకు ఇరువైపులా మొక్కలను పెద్ద సంఖ్యలో పెంచడం జరుగుతుంది. పట్టణాల్లో 700కోట్ల రూపాయల వ్యయంతో 179 చోట్ల అర్బన్ ఫారెస్టులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తెలంగాణ ప్రభుత్వం వినూత్నంగా వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో హరితనిధి ఏర్పాటు చేసింది. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు ఈ హరితనిధిలో భాగస్వాములయ్యారు. వీరందరి నుంచి సేకరించిన మొత్తంలో హరితనిధి ఏర్పాటయింది. హరితనిధికి నోడల్ ఏజెన్సీగా అటవీశాఖ వ్యవహరిస్తుంది. ప్రభుత్వం సంకల్పానాకి ప్రజల సహకారం తోడవడంతో పాటు తెలంగాణకు హరితహారం కార్యక్రమం దిగ్విజయంగా ముందుకు సాగుతుంది. సుమారు ఒక లక్ష కిలోమీటర్ల మేర రాష్ట్ర వ్యాప్తంగా రహదారి వనాలను(అవెన్యూ ప్లాంటేషన్) ఏర్పాటు చేయడం జరిగింది. 13.44 లక్షల ఎకరాల క్షిణించిన అడవులను పునరుద్ధరణ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 19న తెలంగాణ హరితోత్సవాన్ని జరుపుకుంటున్నాము. అన్ని గ్రామాలు, పట్టణాల్లో తొమ్మిదవ విడత హరితహారంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తుంది. తొమ్మిది విడతలో భాగంగా భాగంగా 19,29కోట్ల మొక్కలను నాటాలని లక్ష్యాన్ని నిర్దేశించింది.



రాజస్థాన్‌లోని జలోర్ జిల్లాలో బిపర్జాయ్ బాధితులను తరలిస్తున్న ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది

# చౌదరి వెనుక ఇంకెందరు?

తీసుకుంటే అ తని ఎదుటే అతనితో డ్రగ్స్‌కు సంబంధించి వాట్సాప్ చాటింగ్ చేసిన వారిని ఎదురుగా వుంచి విచారించాలని కూడా పోలీసులు భావిస్తున్నారు. ఇదిలావుండగా టాలీవుడ్ నిర్మాత చౌదరి కొకైన్‌తో దొరికిపోయిన తరువాత అంతకు ముందు సెల్‌ఫోన్ ద్వారా అతను జరిపిన వాట్సాప్ చాటింగ్ ఆధారంగా ఈ కే సులో లింకులున్న వారిని పోలీసులు విచారించాలని భావిస్తున్నారు. ఈ వ్యవహారం ఒకరకంగా 2017 నాటి టాలీవుడ్ డ్రగ్స్ కేసును తలపిస్తోంది. అప్పట్లో కెల్విన్ అ నే నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్ పట్టుబడగా అతన్ని విచారించగా తాను అనేక మంది నటులకు డ్రగ్స్ విక్రయించానని చెప్పాడు. దీని తరువాత తెలుగు సినీ రంగానికి చెంది న 50 మంది వరకు నటులు, డైరక్టర్లు ఇతర ప్రముఖులను అబ్కారీ శాఖ విచారించింది. ఇందులో కొందరి రక్త నమూనాలను, తల వెంట్రుకలను, గోళ్లను కూడా సేక రించి ఎఫ్ఎస్ఎల్‌కు పంపింది. అప్పట్లో ఈ ఘటన తెలుగు రాష్ట్రాలను కుదిపేసింది. అయితే దీని తరువాత ఈ వ్యవహారం అనేక మలుపులు తిరిగి చివరకు ఈ కే సులో అనుమానితులు, నిందితులుగా అబ్కారీ శాఖ పేర్కొన్న వారిని సర్కారు బాధితులుగా ప్రకటించి వారందరికి ఊరటనిచ్చింది. దీని తరువాత ఇదే కేసును మూ డేళ్ల క్రితం కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంటట్ (ఈడీ) మరోమారు విచారించి ఆ విభాగం కూడా అందరికి క్లీన్ చిట్ ఇచ్చింది. ఇక తాజాగా చౌదరి వ్యవహారం ఇ ప్పుడు తెరపైకి వచ్చింది, ఇతని వాట్సాప్ డేటాలో అనేక మంది డ్రగ్స్ కొన్నట్లు వున్నారు. వీరిని పోలీసులు విచారించి నిందితులుగా చేర్చే వీలుంది. ఇప్పుడు సర్కారు ఏం చేస్తుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. 2017 తరహాలో అందరికి క్లీన్ చిట్ ఇస్తారా...? లేదా దోషులుగా తేల్చి శిక్షలు పడేలా చూస్తారా...? అనేది చూడాల్సి వు ంది.

# పాతబస్తీలో కాల్పులు

ఏసిపి దామోదర్‌రెడ్డి కథనం ప్రకారం.....పాతబస్తీ మగర్‌కీ గల్లీ ప్రాంతానికి చెందిన మసూద్ అలీ నా ్యయవాది.కాగా అదే ప్రాంతంలో కొంత మందికి వారసత్వ ఆస్థిగా కొనసాగుతూ వచ్చిన స్థిరాస్తి కలిగి ఉన్నారు.కాగా ఆ ఆస్థిలో వాటాదారులుగా కొనసాగుతున్న పలువురు తమ వాటాలను విక్రయించటానికి సిద్ధమయ్యాడు..అందులో భాగంగా అర్బత్ అనే వ్యక్తికి వారసత్వంగా వచ్చిన ఆస్థిని విక్రయించటానికి వాటాదారులు నిర్ణయించుకున్నారు.అర్ఫత్ కొనుగోలు చేసిన ఇళ్లలోకి వెళ్లటానికి ప్రయత్నిస్తున్న సమయంలో న్యాయవాది మసూద్ అలీ అర్బత్‌ను అడ్డుకుంటు వస్తున్నాడు.తాను యానభై లక్షల రూపాయలకు ఇంటిని ఖరీదు చేశానని,ప్రక్కనే ఉన్న మీర్ మసూద్ అలీ ఖాన్ ఇంట్లోకి వెళ్లకుండ అడ్డుకుంటున్నాడని ఈ విషయమై అర్ఫత్ గత శనివారం మీర్‌చౌక్ పోలీస్‌స్టేషన్‌లో ఫిరద్యాదు చేశాడు.కాగా శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అర్ఫత్ తాను కొనుగోలు చేసిన ఇంట్లోకి వెళ్లటానికి మరో సారి ప్రయత్నించాడు.ఈ విషయాన్ని గ్రహించిన న్యాయవాది మీర్ మసూద్ అలీ తన కుటుంబ సభ్యులైన ముర్తుజా అలీఖాన్,హాసీమున్నీషాలు రాళ్లు,కర్రలతో దాడులకు పాల్పడ్డారు.మీర్ మసూద్ అలీ ఖాన్ తన లైసెన్స్ గన్‌ను తీసుకుని గాలిలోకి కాల్పులు జరిపా డు.దీంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురియ్యారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మీర్ మసూద్ అలీ,ముర్తుజాలను అదుపులోకి తీసుకు న్నారు.దాడిలో గాయపడిన ఇద్దరు మహిళలను పోలీసులు చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఈ కేసును మీర్‌చౌక్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

23న నుంచి 'అనంత'లో

# చంద్రబాబు బస్సుయాత్ర

## విజయవాడకు తరలి వెళ్లిన టిడిపి నేతలు

**అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 23వ తేది నుంచి అనంతపురం జిల్లాలో బస్సు యాత్ర నిర్వహించనున్నారు. టిడిపి కార్యకర్తల్లో జోష్ నింపనున్నారు. గత నెలలో టిడిపి యువనేత నారా లోకేష్ జిల్లాలో పాదయాత్ర నిర్వహించి టిడిపి కార్యకర్తలు అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఆయన నియోజకవర్గాల్లో అధికార వైసీపీ ఎమ్మెల్యేలపై విమర్శలు గుప్పించారు. ఒకవైపు అధికార వైసీపీ అవినీతిక్రమాలను విమర్శిస్తూ మరోవైపు టిడిపి కార్యకర్తలను అక్కున చేర్చుకునేందుకు నారా లోకేష్ యత్నించారు.

ప్రస్తుం అదే టెంపోను కొనసాగించేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బస్సు యాత్రకు శ్రీకారం చుట్టాలని అందులో అనంతపురంజిల్లా నుంచి ప్రారంభించాలని నిర్ణయం తీసుకోవడం విశేషం. ఒకవైపు ఇప్పటికే కోస్తా జిల్లాలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జనంలోకి వెళ్లి ప్రభుత్వంపై నిప్పులు కురిపిస్తున్నాడు. మరోవైపు అదే స్థాయిలో ప్రజల్లో దూసుకెళ్లేందుకు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 23 నుంచి అనంతపురం జిల్లా కదిరి నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టాలని నిర్ణయం తీసుకోవడం విశేషం. టిడిపి అధినేత చంద్రబాబు బస్సు యాత్ర సంబంధించి అధికారికంగా షెడ్యూల్ ప్రకటించాల్సి ఉంది. టిడిపి వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు అనంతపురం జిల్లాలో నియోజక వర్గాల వారీగా చంద్రబాబునాయుడు బస్సు యాత్ర వివరాలు ఇలా ఉన్నాయి.. ఈ నెల 23న కదిరి, 24న పుట్టపర్తి, 25 పెనుకొండ, 26 మడకశిర, 27న కళ్యాణదుర్గం, 28న రాయదుర్గం, 29న ఉరవకొండ, 30న అనంతపురం, 31న రాప్తాడు, జులై 1న శింగనమల, జులై 2న గుంతకల్లులో నిర్వహించనున్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:18/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 889359
2nd Prize Rs.7000/- 24753
3rd Prize Rs.3500/-
16147 29525 31983 50677 74385
82519 85914 90700 94304 98998
4th Prize Rs.200/-
0892 1640 3328 3512 3885 4403 4842
7053 8379 8880
5th Prize Rs.100/-
0624 1134 2589 5450 5708 5766 6117
6609 6950 6971
6th Prize Rs.50/-
0057 1084 2337 4197 6020 7844 9060
0245 1130 2686 4577 6135 7850 9158
0289 1151 2690 4604 6162 7886 9275
0312 1167 2779 4670 6205 8005 9300
0482 1334 2925 4919 6274 8122 9554
0503 1335 3048 4947 6433 8312 9573
0525 1393 3069 5212 6460 8426 9577
0534 1447 3175 5274 6884 8437 9724
0585 1528 3384 5281 6938 8479 9801
0662 1550 3511 5343 6974 8524 9804
0772 1770 3578 5403 7115 8747
0796 1772 3623 5449 7347 8863
0861 1823 4120 5512 7426 8932
0969 1986 4160 5610 7559 8961
1065 2135 4163 5800 7646 9016

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 358871
2nd Prize Rs.7000/- 38166
3rd Prize Rs.3500/-
03826 10051 15171 28980 32779
44876 50271 69955 78265 96260
4th Prize Rs.200/-
0131 0856 1568 1656 2092 2582 2587
3298 7665 8276
5th Prize Rs.100/-
0763 2187 3231 4046 4440 4495 6234
6823 7656 8472
6th Prize Rs.50/-
0083 1202 3366 4705 6486 7832 8900
0148 1349 3407 4734 6501 7837 8911
0255 1410 3435 4883 6671 7853 9001
0276 1553 3574 4903 6723 7931 9378
0297 1768 3588 5045 6828 7951 9416
0313 1952 3935 5264 6940 7991 9559
0458 2088 3988 5450 7144 8033 9673
0533 2120 4062 5753 7160 8061 9689
0544 2518 4139 5758 7207 8084 9773
0554 2527 4205 5806 7216 8231 9917
0572 2571 4402 5981 7434 8374
0584 2799 4410 6014 7440 8557
0783 2849 4575 6313 7472 8679
0964 3154 4584 6439 7553 8839
1151 3341 4669 6455 7743 8878

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:18/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 625673
2nd Prize Rs.7000/- 51792
3rd Prize Rs.3500/-
00566 04856 06229 20023 25376
39678 70475 73096 73525 89925
4th Prize Rs.200/-
0512 1280 2241 3496 3572 3894 4085
7849 9140 9682
5th Prize Rs.100/-
0891 2545 4259 6691 7318 7774 7823
8007 8165 9906
6th Prize Rs.50/-
0108 2746 4248 5311 6220 7747 9312
0231 2982 4441 5354 6315 7771 9354
0275 3015 4502 5392 6327 7782 9357
0307 3091 4535 5496 6351 7825 9470
0766 3106 4588 5500 6466 7859 9516
0811 3367 4635 5674 6498 7863 9811
0873 3378 4652 5744 6587 7914 9817
1019 3564 4669 5774 6784 8512 9818
1215 3764 4678 5842 7008 8518 9827
1572 3810 4683 5869 7405 8569 9854
1777 3857 4737 5892 7411 8795
2195 3924 4878 6043 7593 8948
2247 4003 5097 6070 7666 8973
2458 4092 5128 6113 7670 9174
2532 4242 5228 6153 7739 9268

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 156734
2nd Prize Rs.7000/- 70589
3rd Prize Rs.3500/-
08797 15918 20228 48740 62052
71173 74055 88216 96459 98981
4th Prize Rs.200/-
0010 1735 3542 5168 6398 6766 7258
8218 9455 9928
5th Prize Rs.100/-
0886 1258 2089 2279 2326 3078 3495
4674 4903 8135
6th Prize Rs.50/-
0067 1295 3153 4646 6103 7012 9099
0137 1547 3299 4721 6124 7062 9192
0186 1600 3392 4897 6138 7096 9274
0227 1709 3440 5048 6168 7304 9369
0323 1763 3443 5063 6239 7414 9483
0332 1990 3468 5372 6259 7455 9563
0455 2050 3505 5381 6347 7612 9627
0605 2229 3507 5456 6421 8005 9668
0696 2234 3549 5603 6438 8167 9676
0767 2368 3813 5638 6458 8180 9913
0902 2431 3862 5669 6460 8555
0971 2473 4017 5825 6601 8584
1002 2638 4079 5868 6618 8660
1107 2721 4433 5939 6723 8759
1282 2952 4572 6063 6947 8775

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:18/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 224892
2nd Prize Rs.7000/- 30100
3rd Prize Rs.3500/-
10475 10783 14621 32447 42377
46033 48969 77917 90385 90487
4th Prize Rs.200/-
0833 1411 4096 5924 6462 6872 7170
8202 9139 9364
5th Prize Rs.100/-
1274 2453 2475 3457 3997 4190 6334
9002 9095 9809
6th Prize Rs.50/-
0034 1829 4686 5968 6756 7731 8698
0108 2154 4718 5978 6841 7762 8862
0163 2191 4743 6000 6849 7832 9069
0481 2221 4778 6119 6899 7883 9099
0656 2275 4814 6125 6956 8016 9100
0687 2634 4826 6162 6963 8048 9187
0731 2909 4878 6257 6982 8195 9385
0853 3064 5010 6525 7391 8254 9579
1134 3324 5328 6607 7414 8258 9860
1166 3328 5344 6639 7461 8360 9988
1189 3468 5370 6646 7475 8370
1427 3631 5485 6676 7546 8482
1660 4344 5580 6690 7561 8584
1672 4497 5819 6697 7563 8643
1813 4522 5939 6723 7673 8650

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 257385
2nd Prize Rs.7000/- 34008
3rd Prize Rs.3500/-
01509 01785 04040 14260 16311
24275 51209 69383 82234 98086
4th Prize Rs.200/-
2873 4104 5149 5512 7413 7847 7858
9211 9599 9677
5th Prize Rs.100/-
0282 2422 2745 3316 4106 4269 6185
7828 8203 8730
6th Prize Rs.50/-
0093 1130 2925 4321 5925 7581 9412
0216 1296 3133 4615 5989 7921 9431
0239 1353 3138 4630 6256 8078 9493
0321 1448 3415 4849 6370 8194 9535
0453 1564 3447 4868 6487 8302 9675
0483 1819 3601 4880 6522 8395 9729
0522 1848 3675 4971 6546 8439 9742
0574 1860 3687 4987 6570 8534 9743
0642 1933 3709 5004 6607 8550 9817
0658 2092 3729 5426 6710 8953 9883
0758 2117 3869 5563 6823 9014
0777 2177 3978 5637 6904 9029
0882 2205 3987 5843 7152 9055
1029 2660 4107 5869 7264 9269
1122 2904 4176 5904 7265 9329

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:18/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 937993
2nd Prize Rs.7000/- 23293
3rd Prize Rs.3500/-
00296 00453 08535 32591 32992
43772 49804 53327 81453 86593
4th Prize Rs.200/-
0574 1064 2516 4897 5418 6837 8113
8273 8293 8546
5th Prize Rs.100/-
5109 6718 7145 7391 7549 7665 8438
9082 9496 9979
6th Prize Rs.50/-
0004 1546 2726 4165 5453 7249 8914
0070 1630 2796 4199 5551 7384 9336
0083 1783 2840 4338 5626 7594 9387
0134 1887 3137 4343 5738 7740 9409
0255 1916 3264 4349 5742 7764 9415
0287 2017 3299 4350 5877 7838 9588
0447 2037 3311 4425 6136 8169 9697
0553 2051 3377 4567 6266 8256 9768
0720 2076 3540 4877 6304 8268 9771
0752 2118 3702 5036 6485 8352 9982
0962 2241 3971 5178 6607 8415
1208 2320 3974 5328 6752 8525
1211 2628 4060 5367 6807 8610
1409 2636 4071 5424 6851 8780
1456 2715 4155 5439 7045 8909

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 196252
2nd Prize Rs.7000/- 35227
3rd Prize Rs.3500/-
00286 02207 05841 09672 46294
47367 63344 71021 85727 88997
4th Prize Rs.200/-
0628 1360 3674 4340 5167 6936 7330
7546 8528 8754
5th Prize Rs.100/-
0085 1180 2617 3036 3727 5304 6445
7001 7396 8793
6th Prize Rs.50/-
0265 1065 2948 4722 6259 8062 9506
0307 1204 3081 4953 6408 8281 9571
0327 1387 3261 4996 6430 8295 9678
0339 1446 3271 5080 6464 8309 9723
0343 1561 3438 5407 6552 8368 9741
0440 1911 3512 5504 6758 8369 9783
0450 1983 3604 5524 6814 8471 9874
0489 1996 3813 5598 7064 8571 9892
0497 2143 4041 5608 7134 8683 9894
0604 2182 4075 5677 7237 8739 9922
0873 2277 4112 5731 7388 8870
0905 2455 4468 5911 7590 8926
0926 2460 4538 5949 7617 9089
0934 2586 4573 6079 7707 9138
0999 2620 4628 6200 7952 9357

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:18/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 836125
2nd Prize Rs.7000/- 64507
3rd Prize Rs.3500/-
05068 09076 45302 54199 56667
58583 61430 64873 89312 95474
4th Prize Rs.200/-
0984 2199 3835 4303 4788 4804 5097
8965 9015 9143
5th Prize Rs.100/-
0079 0266 0344 0350 0924 2009 2925
2944 6288 6886
6th Prize Rs.50/-
0002 1415 2521 4135 6209 7289 8821
0077 1509 2559 4440 6458 7315 9016
0098 1512 2789 4458 6602 7357 9093
0264 1513 2805 4467 6691 7370 9096
0295 1628 2864 4526 6701 7406 9176
0409 1634 2926 4549 6709 7474 9253
0450 1735 3122 4735 6726 7565 9339
0574 1784 3123 5032 6764 7790 9342
0605 1794 3259 5255 6771 7817 9464
0771 1943 3462 5263 6876 8000 9515
0822 2014 3500 5525 7006 8139
1102 2047 3829 5741 7059 8149
1110 2215 3842 5746 7062 8406
1236 2320 3864 5887 7096 8425
1392 2412 4072 6094 7170 8612

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 853248
2nd Prize Rs.7000/- 43841
3rd Prize Rs.3500/-
01096 19923 25288 25726 39182
52296 56256 71859 78811 93180
4th Prize Rs.200/-
0367 1915 3090 3228 3432 4298 5391
6082 6812 8371
5th Prize Rs.100/-
0022 0694 1486 2890 3240 4030 5363
7001 8071 9884
6th Prize Rs.50/-
0181 1407 3224 4253 5476 7397 8770
0198 2097 3307 4668 5512 7551 9410
0207 2153 3363 4721 5518 7620 9473
0391 2275 3605 4855 5683 7798 9563
0468 2301 3618 4872 5696 7804 9622
0610 2400 3708 4905 6012 8006 9680
0619 2514 3717 4910 6329 8033 9790
0636 2582 3738 5053 6380 8130 9874
0676 2640 3786 5066 6425 8435 9879
0713 2885 3794 5077 6628 8449 9964
0943 2939 3825 5213 6793 8458
1023 2977 4015 5295 6814 8486
1184 3018 4029 5330 7073 8644
1249 3022 4051 5439 7142 8698
1299 3098 4102 5442 7242 8701

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:18/06/23

SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 436745
2nd Prize Rs.7000/- 71828
3rd Prize Rs.3500/-
14321 25203 36248 47422 47929
58672 69740 71344 82688 93307
4th Prize Rs.200/-
0470 1509 1527 2863 2874 4481 5133
7267 7360 8935
5th Prize Rs.100/-
0198 1462 1735 2153 4348 5125 5256
5479 6819 9303
6th Prize Rs.50/-
0033 1008 1871 3265 4801 6506 8452
0055 1211 2097 3285 4848 6509 8463
0069 1246 2417 3358 5192 6635 8872
0223 1285 2496 3390 5313 6821 8987
0332 1300 2505 3511 5384 6842 9101
0362 1364 2574 3548 5512 6912 9496
0378 1433 2835 3621 5554 6976 9600
0410 1501 2850 3852 5641 6982 9682
0501 1580 2921 4258 5684 7058 9784
0652 1607 2965 4269 5953 7383 9799
0654 1627 2982 4374 5983 7783
0721 1674 3025 4413 6143 7871
0832 1753 3066 4475 6158 8215
0909 1769 3132 4638 6179 8279
0996 1867 3192 4723 6266 8384

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 513328
2nd Prize Rs.7000/- 24989
3rd Prize Rs.3500/-
13922 24149 35846 46504 57151
57931 68495 79799 81423 92956
4th Prize Rs.200/-
1059 1591 2648 3221 3925 5199 6044
7680 8317 9660
5th Prize Rs.100/-
0897 1479 2575 4537 5017 7203 7446
8714 9170 9233
6th Prize Rs.50/-
0099 2000 3092 4241 5863 7723 9209
0130 2030 3128 4356 5893 7766 9235
0820 2036 3289 4358 5944 7962 9296
0823 2041 3292 4588 5975 8098 9367
0876 2067 3371 4597 6032 8432 9435
1095 2125 3454 4965 6103 8459 9575
1099 2153 3462 5034 6206 8493 9584
1167 2155 3515 5048 6279 8578 9753
1263 2537 3659 5089 6586 8751 9782
1265 2715 3846 5170 6752 8783 9875
1445 2899 3869 5466 6952 8879
1541 2949 3903 5517 6977 9080
1696 2994 3948 5695 7007 9104
1723 3027 4063 5737 7429 9107
1858 3050 4238 5853 7667 9111

# ఎండ మంటల్లో జనం విలవిల

జిల్లాలో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంది. మూడు రోజులుగా వడదెబ్బ కారాణంగా ఇక్కడ 400 మంది ఆసుపత్రి పాలయ్యారు. ఇప్పటి వరకు 54 మంది ప్రాణాలు కోల్పోయారు. జూన్ 15న 23 మంది మరుసటి రోజు 20 మంది, తాజాగా 11 మంది ప్రాణాలు కోల్పోయారని బల్లియా జిల్లా వైద్యాధికారులు వెల్లడించారు. అయితే వారి మరణానికి అనేక అంశాలు కారణమని, అందులో వడదెబ్బ కూడా ఒకటి అని చెప్పారు. జ్వరం,శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో పాటు ఇతర కారణాలతో బాధితులు అసుపత్రిలో చేరుతున్నారని... గుండెపోటు,బ్రెయిన్ స్ట్రోక్,డయేరియాలతో చనిపోతున్నారని తెలిపారు. ఇక బిహార్‌లోనూ అధిక ఉష్ణోగ్రతలు బెంబేలెత్తిస్తున్నాయి. గత మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 44 మంది చనిపోగా.... రాజధాని పట్నాలోని 35 మంది ప్రాణాలు కోల్పోయారు. నలందా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో 19మంది,పిఎంఎస్‌హెచ్‌లో 16 మంది మృత్యువాత పడ్డారు. మరో తొమ్మిది మరణాలు ఇతర జిల్లాల్లో నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పట్నా,షేక్‌పురాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వడగాల్పుల తీవ్రత కొనసాగుతున్న దృష్ట్యా అక్కడి విద్యాసంస్థలకు జూన్ 24 వరకు సెలవులు పొడిగించారు.

ఉత్తరప్రదేశ్,బిహార్,తమిళనాడు,మధ్యప్రదేశ్, జార్కండ్,మహారాష్ట్రలోని విదర్భ, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాగల మూడు రోజులు వేడిగాలుల తీవ్రత పెరుగుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వేడిగాలుల నేపథ్యంలో బిహార్‌లో రెడ్ అలెర్ట్ ప్రకటించారు. విదర్భలో కొన్ని ప్రాంతాల్లో చాలా వేడి గాలులు వీస్తాయని, పశ్చిమబెంగాల్, జార్కండ్ లో వచ్చే మూడు రోజులు వేడి మరింత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది.

కోస్తా ఆంధ్రప్రదేశ్,యానాం,తూర్పు ఉత్తరప్రదేశ్,బీహార్,తూర్పు మధ్యప్రదేశ్‌లో రాబోయే రెండు రోజుల పాటు వేడిగాలులు వీస్తాయని తెలిపింది. తెలంగాణ, తమిళనాడు,పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో రానున్న 24 గంటల పాటు వేడిగాలులు వీస్తాయని పేర్కొంది. మరోవైపు బిహార్‌లో హీట్‌వేవ్ గత11 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టింది. అంతకుముందు 2012లో 19 రోజుల పాటు నిరంతరంగా వేడిగాలులు వీచాయి. ఈసారి 20 రోజులుగా వేడిగాలులు వీస్తున్నాయి. మరోవైపు తీవ్ర ఎండల నేపథ్యంలో జార్కండ్‌లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. గోవా,చత్తీస్‌గఢ్, ఎండవేడిని దృష్టిలో ఉంచుకొని సెలవులు పొడిగించాయి.

ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలకు ఒంటిపూట సెలవులు కొనసాగిస్తున్నారు. తెలంగాణలోని పలుల జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్,ఆసిఫాబాద్,మంచిర్యాల,నిర్మల్,జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి,భూపాలపల్లి,ములుగు,భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం, నల్లగొండ, సూర్యపేట,మహబూబాబాద్, వరంగల్,హన్మకొండ జిల్లాల్లో రాగల మూడు రోజుల పాటు తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఆ మూడు రోజుల పాటు అత్యవసరమైతే తప్ప పగటిపూట జనం ఇళ్ల నుంచి బయటకి రావద్దని హెచ్చరించింది. నిత్యం పచ్చదనం,నీటి వనరులతో కూల్‌కూల్‌గా ఉండే ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా ఆదివారం భగ్గున మండిపోయింది.

ఈస్ట్‌లో అత్యధికంగా 45.4 డిగ్రీల టెంపరేచర్లు నమోదయ్యాయి. ప్రకాశం జిల్లాలో 45.3 డిగ్రీలు నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు,మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

# టిజెఎస్‌ను విలీనం చేయం

మాట్లాడారు. తెలంగాణ బచావో యాత్రను ఈనెల 21, 22తేదీలలో ప్రొ.జయశంకర్ స్వగ్రామం అ్కంపేట నుంచి మేడారం వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. గ్రీన్ ఫీల్డ్ బాధితులు, పోడు భూముల సమస్యల పరిష్కారం కాలేదన్నారు. రైతులకు రుణమాఫీ, ధరణి సమస్యలను ఇంకా పరిష్కరించలేదన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. అందుకే తెలంగాణ బచావో యాత్ర చేస్తున్నామని అన్నారు. అందరం కలిసి కొట్లాడితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. పైసలతో రాజకీయాలు చేస్తే కాంట్రాక్టర్లు బతుకుతున్నారని, ప్రజలు బతకడం లేదన్నారు. పైసలు రాజకీయాలను పతనంచేస్తున్నాయని, రాజకీయ నాయకులు బాగుపడుతున్నారన్నారు. ప్రజలను కదిలించే విధంగా ప్రచారం చేస్తామని, రాజకీయాలను మారుస్తామన్నారు. టిఎస్‌పిఎస్‌సి సభ్యులపై దర్యాప్తు చేయకుండా మళ్లీ వాళ్లతోనే నోటిఫికేషన్‌లు ఇస్తే మళ్లీ లీక్‌కాకుండా ఉంటుందా అంటూప్రశ్నించారు.

ధరణి కారణంగా ఇబ్బందులు తప్పడం లేదని, సమస్యలను పరిష్కరించాలంటూ లక్షలాది దరఖాస్తులు వస్తునాయన్నారు. తెలంగాణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అందుకే తెలంగాణ బచావో సదస్సులు చేస్తున్నామని, ఈ సదస్సులో సమస్యలను లేవనెత్తుతామన్నారు. రింగ్ రోడ్డు కోసం కొట్లాడుతామన్నారు. రియల్‌ఎస్టేట్ కోసం రీజినల్ రింగ్ రోడ్డు ప్లాన్ చేస్తున్నారా అంటూప్రశ్నించారు. ప్రజా సమస్యలపై కొట్లాటాలు చేస్తామని, ఈ ర్యాక్రమాలలో కలిసి వచ్చే వాళ్లతో కలిసి పోరాటంచేస్తామన్నారు. ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. తెలంగాణ జన సమితి రాబోయే ఎన్నికల్లో ఎక్కువ చోట్ల పోటీ చేస్తామన్నారు.

**టిజెఎస్ నూతన కమిటీ**

ఉపాధ్యక్షులుగా పిఎల్ విశ్వేశ్వర్, బద్రోద్దీన్, రాజా మల్లయ్య, అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కుంట్ల ధర్మార్జున్, గోపాగాని శంకర్‌రావు, బైరి రమేష్, రమేష్ ముదిరాజ్, మొగడం పల్లి అషప్ప, ముక్కెర రాజు, పల్లె వినయ్‌కుమార్, అధికార ప్రతినిధులు దోలి సత్యనారాయణ, మారబోయిన్ శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు సయ్యద ముజయిద్, సత్యనారాయణ, బాబన్న, రామరథం, సెక్రటరీలు ప్రకాష్‌గౌడ్, ఆఫీస్ సెక్రటరీలు హన్మంతరెడ్డిలు ఉన్నారు. కాగా వీరంత మీడియా సమావేశంలో పాల్గొన్నారు.



మణిపూర్‌లోని విష్ణుపూర్‌లో ఆదివారం హింసాకాండను నిరసిస్తూ కాగడాలతో ప్రదర్శన జరుపుతున్న ప్రజలు

# జెఇఇలో తెలుగు సత్తా

చేయనున్నారు. దేశ వ్యాప్తంగా జూన్ 4న జేఈఈ-2023 అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షకు 1,89,744 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో పరీక్షకు 1,80,372 మంది రెండు పేపర్లకు హాజరయ్యారు. వారిలో 43,773 మంది అర్హత సాధించినట్లు ఐఐటీ గువహటి ప్రకటించింది. ఫలితాల్లో ఐఐటీ హైదరాబాద్ జోన్‌కి చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి 360 మార్కులకుగానూ 341 మార్కులతో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సాధించాడు.

బాలికల విభాగంలో హైదరాబాద్ జోన్‌కి చెందిన నాగభవ్యశ్రీ 360 మార్కులకు గానూ 298 మార్కులను సాధించి ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. పరీక్షకు బాలురు 1,46,111 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,39,727 మంది పరీక్షకు హాజరయ్యారు.. వారిలో 36,264 మంది అర్హత సాధించారు. ఇక బాలికల విషయంలో 43,633 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 40,645 మంది పరీక్షకు హాజరయ్యారు.. అందులో కేవలం 7509 మంది మాత్రమే అర్హత సాధించారు. ఐఐటీ హైదరాబాద్ జోన్ నుంచి 10,432 మంది, ఐఐటీ ఢిల్లీ జోన్ నుంచి 9290 మంది, ఐఐటీ బాంబే జోన్ నుంచి 7957 మంది జేఈఈ అడ్వాన్స్‌డ్-2023కి అర్హత సాధించారు.

**దేశంలో అందుబాటులో ఉన్న సీట్ల వివరాలు..**

23 ఐఐటీల్లో 16,598 సీట్లు, 31 ఎన్ఐటీల్లో 23,994 సీట్లు.. 26 ఐఐఐటీల్లో 7126 సీట్లు, జీఎఫ్‌టీఐల్లో 6,759 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో మహిళలకు సూపర్ న్యూమరరీ కోటా కూడా అమలు కానుంది. ఐఐటీల్లో 1,567 సీట్లు.. ఎన్ఐటీల్లో 749 సీట్లు, ఐఐఐటీల్లో 625 సీట్లు, జీఎఫ్‌టీఐల్లో 30 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఆర్కిటెక్చర్ కోర్సులకు సంబంధించిన అభ్యర్థులు ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్టుకు 11,12 తేదీల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంటుంది. వీరికి సెప్టెంబర్ 14న ఏఏటీ పరీక్షను నిర్వహించనున్నారు. వారి ఫలితాలను సెప్టెంబర్ 17న విడుదల చేయనున్నారు.

**టాప్-10 ర్యాంకర్ల వివర్ల వివరాలు..**

| ర్యాంక్ | పేరు | జోన్ |
|---|---|---|
| 1. | వావిలాల చిద్విలాస్‌రెడ్డి | ఐఐటీ హైదరాబాద్ |
| 2. | రమేష్ సూర్య తేజ | ఐఐటీ హైదరాబాద్ |
| 3. | రిషి కల్రా | ఐఐటీ రూర్కే |
| 4. | రాఘవ్ గోయల్ | ఐఐటీ రూర్కే |
| 5. | అడ్డగడ వెంకట శివరామ్ | ఐఐటీ హైదరాబాద్ |
| 6. | ప్రభవ్ ఖండేల్‌వాల్ | ఐఐటీ ఢిల్లీ |
| 7. | బిక్కిన అభినవ్ చౌదరి | ఐఐటీ హైదరాబాద్ |
| 8. | మలై కెడియా | ఐఐటీ ఢిల్లీ |
| 9. | నాగిరెడ్డి బాలాజీ రెడ్డి | ఐఐటీ హైదరాబాద్ |
| 10. | యక్కంటి ఫణివెంకట మణీందర్‌రెడిన | ఐఐటీ హైదరాబాద్ |

## వారం - వర్జ్యం

**19-6-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె మృగశిర పాడ్యమి ఉ.09-36; ఆరుద్ర సా.06-58
వర్జ్యం లేదు
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12; మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** ఆర్థికంగా ఆశించిన ఫలితాలు పొందుతారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. రుణాలు మంజూరవుతాయి.

**కర్కాటకం:** చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా వుండండి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి. వివాదాలకు దూరంగా ఉండండి.

**కన్య:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. ప్రశాంతత కరువవుతుంది.

**తుల:** ప్రభుత్వ సంబంధమైన పనులు పరిష్కారమవుతాయి. శ్రమ అధికం.

**వృశ్చికం:** వాహన యోగం. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కుంభం:** దేశాంతర ప్రయాణ సూచనలు న్నాయి. ఉద్యోగులకు బాగుంటుంది.

**మీనం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

-పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'ఎమర్జెన్సీ' చీకటి యుగం

తుపాను మిగిల్చిన విషాదం, విధ్వంసం గురించి గుజరాత్‌లోని కచ్‌ప్రజలు సత్వరమే కోలుకుంటారన్న విశ్వాసాన్ని వ్యక్తంచేసారు. రెండు దశాబ్దాలక్రితం సంభవించిన విధ్వంసకర భూకంపంనుంచి కచ్‌కోలుకోగలదా? అని అప్పట్లో సందేహాలు వ్యక్తం అయ్యాయని, కానీ స్థానికులు ఈ అనుమానాలను పటాపంచలు చేసారన్నారు. కొన్నేళ్లుగా భారత విపత్తు నిర్వహణ సామర్ధ్యం మరింత మెరుగుపడిందని అన్నారు. తన అమెరికా పర్యటనలోభాగంగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి కార్యాలయం లో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు చెప్పారు. అంద రూ యోగాను అలవరుచుకోవాలని దానిని దిన చర్యలో భాగంచేసుకోవాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు.

# నిధుల వేటలో సర్కార్

భావిస్తోంది. అయితే వార్షిక బడ్జెట్‌లో రుణ మాఫీకి కేవలం 6,385 కోట్ల రూపా యలనే కేటాయించింది. ఇది రుణ మాఫీకి మూలకూ సరిపోదు. రుణ మాఫీ కావాలంటే దాదాపు 20 వేల రూపాయల వరకూ అవసరం ఉంటుందని అంచనా.

అలాగే దళిత బంధు పథకాన్ని 118 నియోజకవర్గాల్లోని 1.30 లక్షల మంది లబ్దిదారులకు అమలు చేయాలంటే భారీగా నిధులు అవసరం ఉంది. ఇందుకు బడ్జెట్‌లో దాదాపు 13 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. అంతేకాకుండా సొంత జాగా ఉన్నవారికి ఇండ్లు కట్టుకునేందుకు గృహలక్ష్మి మరోవక్క పీఆర్సీ విషయంలో విద్యుత్ ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి రాష్ట్ర ఖజానాకు మరింత నిధుల అవసరం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో ఏదో విధంగా ఆదాయం తీసుకురావలని వివిధ శాఖలకు లక్ష్యాలను నిర్ధారించినట్లు తెలియవచ్చింది.

# రెండో పంపు ట్రయల్ రన్ సక్సెస్

రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు హర్షం ప్రకటించారు. ఈ ట్రయల్ రన్‌ను ప్యాకేజీ 9 ఈఈ గంగం శ్రీనివాస్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బాగంగా ప్యాకేజీ 9లో నిర్మించిన మల్కపేట రిజర్వాయర్‌ను పక్షం రోజుల్లో సిఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంబించనున్నారు. గత నెల మే 23న మొదటి పంపు ట్రయల్ రన్ విజయవంతం కాగా రెండో పంపు కూడ ట్రయల్ రన్ విజయవంతం అయింది. దీంతో మల్కపేట రిజర్వాయర్ ప్రారంభోత్స వానికి సిద్ధం అయింది.

# తూర్పులో నన్నపునేని భారీ బహిరంగ సభ విజయవంతం

## సభకు తరలివచ్చిన ఆశేష ప్రజానీకానికి ధన్యవాదాలు

## కేటీఆర్‌పై అనుచిత వాఖ్యలు సరికాదు

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 618 కోట్లతో కేటిఆర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన సందర్భంగా శనివారం తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో అలాగే నియోజకవర్గ కార్పొరేటర్లు ఇంచార్జిలు డివిజన్ల అధ్యక్షులు అందరి సమిష్టి కృషితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. సభ విజయోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఓ సిటిలోని ఎమ్మెల్యే నూతన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అలాగేనాపై అభిమానంతో సభకు కనివిని ఎరుగని రీతిలో దాదాపు 50వేల పైచిలుకు అశేష ప్రజానీకం హాజరై సభకు ఊహించని విధంగా సభను విజయవంతం చేసినందుకు గాను ఎమ్మెల్యే శిరస్సు వంచి నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కేటీఆర్ ఓరుగల్లు పర్యటనలో వరంగల్‌కు మహర్దశ వచ్చిందని ముఖ్యంగా శనివారొ మొత్తం నియోజకవర్గానికి కేటాయించడంతో పాటు మంత్రి కేటిఆర్ స్వయంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభించి మా ఆతిధ్యం స్వీకరించిన మంత్రులకు, కలెక్టర్లు, పోలీసు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు, ఇంచార్జిలు యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, మీడియా ప్రతినిధులకి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### మాజీ ఎమ్మెల్యే కొండా మురళీధర్‌రావుపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే....

తదనంతరం సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి కేటిఆర్‌పై అనుచిత వాఖ్యలు చేసినందుకు మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీదర్‌రావుపై విరుచుకు పడ్డ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని ఈ సందర్భంగా నీనే పుడింగిని అని ఫోజులు కొట్టుకునుడు బంజేయ్ అని కొండా మురళి అని ఘాటుగా స్పందిస్తూ దీన స్థితిలో ఉన్న నాయకత్వం ఎక్కడైతే ఉందో అక్కడ పెద్ద నాయకుల మీద ఒక రాయి వేసి పెద్దోళ్లు అవుతామని అనుకుంటున్నారు. ఆకాశానిపై ఉమ్మితే వాళ్లమీదనే పడుతుంది తప్పా మరొకటి ఉండదని భయస్తులా అని మాట్లాడుతున్నారు. భయస్తులు అయితేనే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రాష్ట్రం కోసం కొట్లాడిన కేసిఆర్ తెలంగాణ తెచ్చారా..? నువ్వెంత బయస్తునివో నాకు తెలుసు నువ్వెంత పిరికి అంటే అందరి కంటే నాకు భాగా తెలుసని కేసిఆర్ నాయకత్వాన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణను ఐటి మున్సిపల్‌ను ఉన్నతమైన స్థానాల్లో నిలబెట్టి తన ప్రతిభను చాటుకున్న నాయకుడు తెలంగాణ యూత్ ఒక ఐకాన్ కేటిఆర్ అని ప్రజాస్వామ్యంలో ప్రత్యేక రాజకీయాల్లో ఉన్న అందరు ఓటు ద్వారా గెలిస్తే ప్రజాసేవ చేసి నిరూపించుకోవాలని హితువు పలికారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతులైనారని, ఈ నియోజకవర్గంలో ప్రజలు వ్యాపార, వాణిజ్యులందరు ఇలా చిల్లర మల్లర మాట్లాడే వారని తూర్పు ప్రజలు ఒప్పుకోరని మీసాలు అంటూ చిల్లరగా మాట్లాడుతున్నావ్.. మరి మీ రాహుల్‌గాంధీకి కూడా లేవు అలాగని మీ రాహుల్‌గాంధీ కూడా భయస్తుడా చేతగాని వాళ్లు అనేది నువ్వే చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మీటింగ్ పెట్టి తన్నుకుంటున్నారని కుక్కలు చిప్పిన ఇస్తారులా ఉంది మీ కాంగ్రెస్ పార్టీ, నీవు పోటీ చెయ్యి జీవితం మొదటి నుండి అన్ని వసూలు చేయడానికి నన్నపునేని నరేందర్ సిద్దంగా ఉన్నాడని హెచ్చరించారు.

# హుస్నాబాద్‌లో గెలిచేది బిజెపి బొమ్మ శ్రీరామ్



**భీమదేవరపల్లి జూన్18 ప్రభాతవార్త:**

హుస్నాబాద్ నియోజకవర్గంలో గెలిచేది బిజెపి అని బొమ్మ శ్రీరామ్ అన్నారు. ఆదివారం రోజున బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా బొమ్మ శ్రీరాంను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతమైందని రాబోయేఎన్నికల్లో బిజెపి గెలుస్తుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య నువ్వుకూడ బిక్షపతి మీసం మహేష్ అంబిర్ కవిత బొల్లంపల్లి శ్యామ్ బందారి కరుణాకర్ బుర్ర రాజయ్య తదితద బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నడికూడలో మంచి నీళ్ళ పండగ



**నడికూడ,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నడికూడ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఊర రవిందర్‌రావు ఆద్వర్యంలో గ్రామంలోని మంచి నీళ్ళ ట్యాంక్ వద్ద మంచి నీళ్ళ పండగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజలకు నీళ్ళకు కొదువ లేకుండా ఉండేందుకు సీఎం కేసీఆర్ మిషన్ భగీరధ పథకం ద్వారా ప్రతీ ఇంటికీ నల్లా కనెక్షన్ ఇచ్చి మంచి నీళ్ళు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఈ శ్రీనివాస్,ఎపిఎమ్ రమాదేవి,గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్,వార్డు సభ్యురాలు మామిడి బిందు,సీఎ సంతోష,రావుల కావ్య,మహిళలు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మంచి నీళ్ళ పండుగ వేడుకలు

## వాటర్ ట్యాంక్‌ల వద్ద నెలకొన్న పండుగ వాతావరణం

## అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు

**రాయపర్తి, జూన్ 18, ప్రభాతవార్త**

మండలంలోని కొత్తూరు,ఏకే తండా గ్రామాలలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మంచి నీళ్ల పండుగ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల నుండి గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచులు కందికట్ల స్వామి, మూడు రంగమ్మ మాట్లాడుతూ ఇంటింటికి తాగునీరు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు.మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు అందుతుందని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు మంచి నీటి ఓసం ఎన్నో ఇబ్బందులు పడ్డారని,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథతో మహిళలకు మంచి నీటి కష్టాలు



తీర్చారాని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అస్మ, మిషన్ భగీరథ సూపర్ వైజర్ వెంకటేష్, కారోబార్ కందికట్ల సురేష్, చంద్రు, నాయకులు మూడు చక్రు నాయక్, జగన్, స్వప్న, యాక లక్ష్మి, వసిమ బేగం తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కార్యకర్తల త్యాగాల ఫలితమే నేటి బిజెపికి అధికారం

## బిజెపి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు

**రాయపర్తి, జూన్ 18, ప్రభాతవార్త**



దేశంలో అనేకమంది సీనియర్ కార్యకర్తల త్యాగాల ఫలితమే నేడు దేశంలో బిజెపి రాజ్యాధికారానికి ప్రతిరూపం అని బిజెపి పూర్వ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని వికాస్ స్కూల్ ఆవరణలో జరిగిన బిజెపి పాలకుర్తి నియోజకవర్గ స్థాయి జ్యేష్ఠ(సీనియర్) కార్యకర్తల సమావేశం బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ జాతీయవాద సిద్ధాంతం నిర్మాణం కోసం అనేకమంది నాయకులు బలిదానం అయ్యారని వారి స్ఫూర్తితో నేటితరం నాయకులు అధికారం దిశగా పని చేయ్యాలని పిలుపునిచ్చారు.పాలకుర్తి నియోజకవర్గంలోని యువత బిజెపిలో చేరడం శుభసూచకం,నాటి తరం నాయకులు యువతకు ఆదర్శం వారి సూచనలతో పార్టీ అభివృద్ధికి సైనికుల్లా పని చేయాలని అన్నారు.ఈ సందర్భంగా భారత ప్రదాని నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలు ఇంటింటికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమ్మేళనంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, లేగ రామ్మోహన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా శిక్షణ తరగతుల కన్వీనర్ పాకనాటి దామోదర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్, దొంగరి మహేందర్, రంగు రాము గౌడ్, జిల్లా అధికార ప్రతినిధులు గడ్డం నరేందర్, చింత సృజన్, రాయపర్తి మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, నూనె అనిల్, ఎనగందుల శ్రవణ్, పల్లె కుమార్, శ్రీకాంత్, ఉపేందర్, నవీన్ రెడ్డి, బూర్గు నవీన్, రాపాక ప్రశాంత్, ప్రభాకర్, సుమన్, గణేష్, శివనేత్ర, 150 మంది సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించిన కార్పొరేటర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా 618 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకొని ఎమ్మెల్యే నరేందర్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ విజయవంతం అయిన సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను ప్రత్యేకంగా కలిసి గజమాలతో సన్మానించిన 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్, ఈ కార్యక్రమంలో చింతాకుల అనిల్, ఆర్‌డిఎ మెంబర్ గోరంట్ల మనోహర్, డివిజన్ల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. చీ

# రెడ్డి సంఘం అధ్యక్షులుగా కొడకండ్ల సుదర్శన్ రెడ్డి

**భీమదేవరపల్లి జూన్18 ప్రభాతవార్త:**

భీమదేవరపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షునిగా కొడకండ్ల సుధర్శర్శన్ రెడ్డి ఏకగ్రావంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు జైపాల్ రెడ్డి జిల్లా నాయకులు అర్జున్ కిషన్ మట్ట రాజశేఖర్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా పెంటపూర్తి దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొట్టే కృష్ణా రెడ్డి, గౌరవ సలహాదారునిగా కేతిరి లక్ష్మారెడ్డి, నంగనాయకుల వెంకటరెడ్డి, గూడెల్ల రాజిరెడ్డి, మార్పిడి మహెందర్ రెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి, ఉపాధ్యాక్షులుగా ఎర్రబెల్లి రమణారెడ్డి, పెంటపూర్తి రంజిరెడ్డి, కొంగుల రామచంద్రా రెడ్డి, తిరుపతి రెడ్డి భీమిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఆశిరెడ్డి ఆదిరెడ్డి, గురువా రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎన్నియ్యారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ మండల ఎడ్డి సంఘం అభివృద్ధికి పేద రెడ్డి సభ్యులకు సహాయ సహాకారాలు అందేల చూస్తానని అన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

## - కమీషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

జీడబ్ల్యూఎంసీలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జీడబ్ల్యూఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా ఒక ప్రకటణలో తెలిపారు. ఈ విషయాన్ని గమణించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జీడబ్ల్యూఎంసి కార్యాలయానికి రాకూడదని ఆయన కోరారు.

# కొండా పేరు చెప్పాలంటేనే గుండెల్లో ధైర్యం ఉండాలి

## బిడ్డా పేడుమూతి కెటిఆర్ నోరు దగ్గర పెట్టుకో ఖబడ్దార్
## రౌడీని అయితే ఎమ్మెల్యే ఎమ్మెల్సీ టికెట్ ఎలా ఇచ్చావ్
## వరంగల్ తూర్పు కొండా దంపతుల ఇలాకా గర్తుంచుకో
## తూర్పులో టిఆర్ఎస్ గెలవడానికి కొండ దగ్గరకు వచ్చింది గుర్తుందా

**వరంగల్ జూన్18 ప్రభాతవార్త:**
శ్రీ కృష్ణదేవరాయుల వంశంకు చెందిన వాణ్ణి కొండా మురళి వచన బధ్ధుడు రాత్రొక మాట పగలొక మాట మాట్లాడే వాడు కాదని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటి పురపాలక మంత్రి కెటిఆర్ వరంగల్ పర్యటనలో భాగంగా చేసిన వ్యాఖ్యలకు ధీటుగా ఆదివారం ప్రెస్ మీట్‌లో ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే నని తూర్పులో కోండా సురేఖ గెలుస్తుందని కొండా మురళి పేరును చెప్పాలంటేనే భయపడే నువ్వు మా గురించి మాట్లాడేటోనివా అని హెద్దేవ చేవారు. వరంగల్ తూర్పులో టిఆర్ఎస్ గెలవడానికి కొండా మురళి దగ్గరకు వచ్చింది గుర్తుందా గూండా అని తెలిసి ఎమ్మెల్సీ ఎందుకు ఇచ్చావ్ అని ప్రశ్నించారు. నియోజవకర్గం వదిలి పోలేదని అక్కడి ఉంటా ఇక్కడి ఉంటానని ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా దంపతులు తెలియని గడప లేదని స్పష్టం చేశారు. వరంగల్ తూర్పు కొండా దంపతుల ఇలాకా తూర్పులో గూండాలు రౌడీలకు చోటివ్వద్దని అంటున్నావ్ గతంలో నువ్వు నాదగ్గరకు వచ్చావా నేను నీ దగ్గరకు వచ్చావా మీ లాగా అభివృద్ధి పనులకు కమీషన్లకోసం కక్కుర్తి పడే వాణ్ణి కాదని మాట మీద నిలబడే వాన్నని అన్నారు. నీకు దమ్ముంటే నాకు పిలిచి ఎమ్మెల్సీ టికెట్ ఎందుకు ఇచ్చావో జిల్లా ప్రజలకు చెప్పాలని పేద ప్రజల కొట్లాడితే గూండా రౌడీ అంటే అందుకు నేను గూండా రౌడీనే అని అన్నారు. వరంగల్ తూర్పు నియోజక వర్గంలో బస్వరాజు సారయ్యను ఓడ గొట్టేందుకు పార్టీలోకి రావలని పిలిచావ్ నాకు ఆత్మాభిమానం ఉన్నందునే తరాజు జోకెటోడు పార్టీలోకి వస్తే మేము బయలకు వచ్చామన్నారు. కెసిఆర్ కెటిఆర్ మాటలు నమ్మవద్దని చత్తీస్‌గడ్ కార్ణాటకలో లాగానే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు.

**కార్పోరేటర్‌గా గెలవడానకి కాళ్ల మొక్కావ్:**
కాళ్ల మొక్కి కార్పోరేటర్‌గా గెలిచి ఎమ్మెల్యే కాగానే కల్లు నెత్తికెక్కితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే నరేందర్‌ను హెచ్చరించారు. కొండా దంపతులు భీదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం చావుకైనా వెనకాడరనే చరిత్ర ఉందని గుర్తు చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా సురేఖ గెలుపు కాయమని అందుకే బిఆర్ఎస్ నాయకుల గుండెల్లో రైళ్ల పరుగెడుతున్నాయని హెద్దేవ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వరంగల్ తూర్పులో ఎవరైతే అక్రమాలకు పాల్పడుతారో వారినుండి అనా పైసాతో కక్కించి పేదలకు పంచి పెడుతానని తనదైన శైలిలో వ్యాక్యానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రమేశ్, మడిపెల్లి కృష్ణ, మీసాల ప్రకాశ్, చిప్ప వెంకటేశ్వర్లు, కత్తెరశాల శ్రీధర్, మంథని సునీత, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా రాకేష్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు



**హసన్‌పర్తి , ప్రభాతవార్త:**
హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన కేదాసి రాకేష్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా గడ్డం వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు సంఘము పెద్ద మనుషులు విద్యాసాగర్ మాటేటి భాస్కర్ నల్ల సత్యనారాయణ లు తెలిపారు. ఎన్నికల్లో గూడూరు లక్ష్మీనారాయణ, కేదాసి రాకేష్ లు పోటీ పడగా ఇరువురికి సమానంగా 223 ఓట్లు పోలవడంతో ఫలితాలను నిలిపివేశారు. ఇద్దరు అధ్యక్ష అభ్యర్థుల అభిప్రాయం మేరకు సంఘ పెద్ద మనుషులు టాస్ ద్వారా అధ్యక్షున్ని ఎన్నుకొనుటకు నిర్ణయించారు. ఎన్నికల అధికారులు టాస్ ద్వారా కేదాసి రాకేష్ అధ్యక్షుడిగా. ఎన్నికైనట్లు ప్రకటించారు. దీంతో రాకేష్ ప్యానెల్ మొత్తం గెలిచినట్లుగా నిర్ధారణ చేశారు రాకేష్ ప్యానెల్‌లో ఉపాధ్యక్షుడిగా తలకొక్కుల సుభాష్, కోశాధికారిగా మాటేలి దీప్ రాజ్, లతోపాటు కమిటీ సభ్యులు ఎన్నికవ్వడం జరిగిందని ఎన్నికల కమిటీ తెలిపారు. హసన్ పర్తి పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షల తెలిపారు.

# అక్రమంగా విద్యుత్ ట్రాన్స్‌ఫారం గద్దె నిర్మాణం

## గతంలో మూగజీవిని భలిగొన్న దుండగులు
## విద్యుత్ అధికారుల అనుమతి లేనుమతి లేకుండానే వ్యవహారం

**భీమదేవరపల్లి జూన్18 ప్రభాతవార్త:**
భీమదేవరపల్లి ప్రధాన రోడ్డుపై అక్రమంగా ట్రాన్స్‌ఫారం గద్దె నిర్మాణం జరుగుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ ప్రదేశంలో ట్రాన్స్‌ఫారం ఉన్నప్పుడు విద్యుత్ గురై మూగజీవి మరణించడంతో ఈ ప్రదేశం నంచి ప్రధాన రహదారికి కొంచెం దూరంలో విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ఫార్మర్ నిర్మించి దాని చుట్టూ రక్షణ జాలిని ఏర్పాటు చేయడం జరిగింది. ట్రాన్స్ఫార్మర్ తొలగించి రోడ్డుకు దగ్గరలో విద్యుత్ అధికారుల అనుమతి లేకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ గద్దెని నిర్మంచడం వల్ల ప్రాణాలు కోల్పోయే ప్రమాదాల సంభవిస్తాయని స్థానికులు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం లేకుండానే జరుగుతున్న ఈ నిర్మాణాలను అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ప్రమాదాలు నివారించేందుకు అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ప్రజాసంఘాల బస్సు యాత్రను జయప్రదం చేయండి

## సిపిఎం చెంతమల్ల రంగయ్య



**మామునూర్ జూన్18 ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రజా సంఘాల పోరాటాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అదివారం కరీమాబాదు ఉర్సు గుట్ట ఆర్ఎస్ భవన్లో ఏర్పాటు చేసిన ప్రజా సంఘాల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ నిరుపేదలకు ఇంటి స్థలాలు, డబుల్ బెల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారికి కేటాయించాలని తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేద పోరాట ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జస్సుయాత్ర జూన్ 18 నుండి 27 వరకు కొనసాగుతుందని అన్నారు. బస్సు యాత్రలో భాగంగా జూన్ 21న నాయుడు పంపు ఆర్టీవో జంక్షన్ వద్ద బహిరంగ సభ ఉదయం 11 గంటలకు జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇల్లు లేని వారికి స్థలాలు, గుడిసె వాసులకు 58, 59 జీవో ప్రకారంగా పట్టాలు పూర్తి చేయలేదు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రెషన్ కార్డు ఇవ్వని పరిస్థితి, కుల వృత్తుల లోను జూన్ 21 వరకే చివరి తేదీ మూలంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని పరిష్కారించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అరూర్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి, దుర్గయ్య, ఎండి యాకు పాషా రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సభ విజయవంతంకు దివ్యంగుల కృషి

## నవతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి అజీమ్



**వరంగల్ జూన్18 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహా సభ విజయవంతంకు దివ్యంగాల కృషి ఉందని నవతెలంగాణ ఫోరం రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు ఎం.డి అజీమ్ అన్నారు. ఈ సందర్బంగా వరంగల్ పోస్ట్ ఆఫీస్ నుండి ఉమ్మడి జిల్లా దివ్యాంగులు ర్యాలీగా సభాస్థలికి చేరుకున్నారు. రానున్న ఎన్నికల్లో బిఆరెస్ విజయానికి రాష్ట్ర దివ్యాంగులు కార్యోణ్ముఖల్తై పనిచేయాలని కేసీఆర్ కెటీఆర్ పాలనలోనే దివ్యంగులకు సముచిత గౌరవం దక్కిందని అన్నారు. ఈ సందర్బంగా సహకరించిన దివ్యంగా సోదర సోదరీ మణులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గై సతీష్, బత్తిని రాజు, రచ్చ శ్రీధర్, అడ్లూరి వాణి, అబ్దుల్ ఫబ్బీర్, సిరిపురపు రాజేశ్వర్, నీలం రాజు, పుప్పాల రమేష్, కలకోట్ల వంశీ, పిన్నంటి రవిందర్, తదితరతులు పాల్గొన్నారు.

# ఘనంగా మంచినీళ్ల పండగ




**భీమదేవరపల్లి జూన్18 ప్రభాతవార్త:**
మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో ముంచినీళ్ల పండుగను ఆదివారం గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీళ్ల పండుగకు ముఖ్య అతిథిగా ఎంపీడీవో ఎల్ భాస్కర్ హాజరయ్యారు. ర్యలీ తీసిన అనంతరం వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని ప్రతి ఇంటికి నల్లాల ద్వారా అందించడం ద్వారా మండలంలోని గ్రామాల్లో మంచినీటి కోరత తీరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎంపిటీసీ అప్పని పద్మ బొల్లంపల్లి రమేష్ ఎంపీ ఓ యాదగిరి ఏఈఆర్ డబ్ల్యూఎస్ రాజమల్లారెడ్డి మహిళా గ్రూపు సంఘ నాయకురాలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న రమేష్‌కు కృతజ్ఞతలు

## సర్పంచ్ రవిందర్‌రావు



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలో అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పులో అడ్డుగా ఉన్న నారగాని రమేష్ తన ఇంటిని స్వచ్ఛందంగా తొలగిస్తున్నట్టు గ్రామ సర్పంచ్ ఊర రవిందర్‌రావు తెలిపారు. ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి ఆదేశాల మేరకు గ్రామ అభివృద్ధికి సహకరించిన నారగాని రమేష్‌కు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజకవర్గంలో అవినీతి పెరిగిపోయింది..!

**- భోజ్యనాయక్ విగ్రహం ఏర్పాటు చేస్తా - రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌ను, నన్ను ఆశీర్వదించండి - ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**



స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 18 ప్రభాతవార్త : నియోజకవర్గంలో అవినీతి పెరిగిందని తనకు ఖడ్గం ఇచ్చి బాధ్యతను పెంచినందుకు ఖడ్గంతో అవినీతి నరుకుతానని ఎమ్మెల్సీ కడియంశ్రీహరి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం డివిజన్ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాజేష్‌నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గిరిజనోత్సవం కార్యక్రమానికి కడియం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గిరిజనులు కల్మషం లేని మనసు కలవారని, వారు తనకు అపూర్మ స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. తాను అవినీతి చేయలేదని ఎవరికి తలవంచలేదన్నారు. కేసీఆర్ హయాంలో తండాలు అభివృద్ధి చెందాయి అందులో భాగంగా తండాలను గ్రామపంచాయతీలుగా చేశారని అన్నారు. నియోజకవర్గంలో 24గిరిజన గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాయని వాటికి గ్రామ పంచాయతీ భవనాలు మంజూఉ చేశానని పేర్కొన్నారు. తన హయాంలో జఫర్‌గడ్, రఘునాథపల్లి మండలాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈమధ్యకాలంలో రఘునాథపల్లి, లింగాలఘణపురం మండలంలోని తండాలలో అభివృద్ధి లేదని తాను ఆయా తండాలకు రోడ్లు మంజూరు చేశానని చెప్పారు. తన నిధుల నుంచి ఇతర ఎమ్మెల్సీ నిధుల నుంచి తండాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశానన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్‌తో నియోజకవర్గం కేంద్రంలో రెండుకోట్లతో బంజారా భవన్ ఏర్పాటు కొరకు మంజూరు చేయించానని భవన్ ముందు తెలంగాణ అమరవీరుడు భోజ్యనాయక్ విగ్రహం ఏర్పాటు చేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంత్‌సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని నియోజకవర్గం కేంద్రంలో సంత్ సేవాలాల్ భవన్‌ను నిర్మిస్తానన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన వారు ప్రజల సంక్షేమానికి కృషి చేయాలి కానీ స్వార్థంతో సంపాదించుకుంటే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. గత 40సంవత్సరాల క్రితం తనకు రాజకీయంగా జన్మనిచ్చినందుకే నియోజకవర్గంను పట్టుకుని ఉంటున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడం మానుకోవాలని, సంతోషంగా నిర్వహించుకుంటున్న ఉత్సవాలను దగాకోరు ఉత్సవాలు అనడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దగుల్బాజీ, దివాళ కోరుమాటలు మాట్లాడవద్దని అన్నారు. ప్రజలు సన్నాసుల, దద్దమ్మల మాటలు వినొద్దని కోరారు. బీజేపీ ప్రభుత్వం ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం మంజూరైనా కూడా ఏర్పాటు చేయడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మవద్దని, మన ఓటు బ్యాంకును వారు వాడుకుంటున్నారని తెలిపారు. నవంబరులో ఎన్నికలు రావొచ్చని అందరు సిద్దంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, సర్పంచ్ లఘోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి, సర్పంచ్‌లు రూప్లనాయక్, మాలోతు లలిత హన్మంతునాయక్, ఎంపీటీసీలు బూర్ల లతా శంకర్, ఇనుగాల రజిత రాజిరెడ్డి, రజాక్‌యాదవ్, మాలోతు లలిత శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మనన తీగల కరుణాకర్‌రావు, మాజీ జడ్పీటీసీ స్వామినాయక్, మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడిగా జ్యోతి రవి ఎన్నిక

**ఈసీ మెంబర్‌గా బోనగిరి శ్రావణ్‌కుమార్**




జఫర్‌గడ్, జూన్ 18 ప్రభాతవార్త : మండలకేంద్రమైన జఫర్‌గడ్ గ్రామానికి చెందిన జ్యోతిరవి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కాగా ఇదే గ్రామానికిచెందిన బోనగిరి శ్రావణ్‌కుమార్ ఈసీ మెంబర్‌గా ఎన్నికైనట్లు సంఘం జిల్లా అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5న జిల్లాకేంద్రంలో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ద్వితీయ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈఎన్నికలు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా జ్యోతిరవి ఎన్నిక కాగా, ఈసీ మెంబర్‌గా బోనగిరి శ్రావణ్‌కుమార్ ఎన్నికైనట్లు వారు తెలిపారు. అనంతరం జ్యోతిరవి, శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నిరంతర పోరాటాలు సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజులలో కూడా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మరిన్ని పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ఇండ్లు, ఇంటిస్థలాలు ప్రభుత్వం కల్పించాలని వారు కోరారు. తమ ఎన్నికకు సహకరించిన జర్నలిస్టులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రెగ్యులరైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని కేటీఆర్‌కు విజ్ఞప్తి



ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 18 ప్రభాతవార్త : రాష్ట్రంలోని యూనివర్శిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని శనివారం వరంగల్‌కు వచ్చిన ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కెటీఆర్‌ను కేయూజాక్ డెలిగేషన్ విజ్ఞప్తిచేసింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని కేసీఆర్ వరంగల్‌కు వచ్చిన సందర్భంగా వినతిపత్రం అందచేయడం జరిగిందన్నారు. అందుకు ప్రతీగా వారు అందరిని క్రమబద్ధీకరించే విధంగా ఆదేశాలు జారీచేయాలని అప్పటి సీఎస్ సోమేశ్‌కుమార్‌కు ఆదేశించడం జరిగిందని, కానీ ఇంతవరకు క్రమబద్ధీకరణ జరగలేదని, కాబట్టి మమ్మలను క్రమబద్ధీకరించాల్సిందిగా తగిన ఆదేశాలను సంబంధిత అధికారలను ఆదేశించాలని యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపక జేఏసీ కేటీఆర్‌కు విజ్ఞాపన పత్రం అందచేశారు. కార్యక్రమంలో కేయూ జాక్ చైర్మన్ డా.పి.కర్ణాకర్‌రావు, డా.బైరి నిరంజన్, డా.ఫిరోజ్‌పాషా, డా.లింగయ్య, డా.చిర్రరాజు, డా.సాధు రాజేష్ పాల్గొన్నారు.

## ప్రగతి నివేదన యాత్రలో ప్రజాసమస్యల పరిష్కారంకోసం కృషి



రఘునాథపల్లి, జూన్ 18 ప్రభాతవార్త : ప్రగతి నివేదన యాత్ర పేరుతో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య గత పదహారు రోజులుగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో తిరుగుతూ ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకుంటున్నారు. అందులో భాగంగా మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో శనివారం రాత్రి రైతువేదిక వద్ద పల్లెనిద్ర చేసిన ఎమ్మెల్యేరాజయ్య ఆదివారం ఉదయం ఖిలాషాపురం గ్రామంలో వీధులన్నీ తిరుగుతూ ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరిస్తుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జి మడ్లపల్లి సునీత, శివరాత్రి రాజు, తిప్పారపు రమ్య, కావటి రాజయ్య, జిట్టే వీరస్వామి, కమలాకర్‌గౌడ్, రాజేందర్‌నాయక్, శంకర్ పాల్గొన్నారు.

**జనగామ వార్త**

## స్టేషన్‌లో స్టేషన్ మాస్టర్ నేనే..

**- స్టేషన్‌లో మరోసారి గులాబీజెండా ఎగురవేస్తా**

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



రఘునాథపల్లి, జూన్ 18 ప్రభాతవార్త : స్టేషన్‌లో స్టేషన్ మాస్టర్ ఒక్కరే ఉంటారని.. స్టేషన్‌లో నాకు నేనే పోటీ తప్ప ఎవరితో పోటీ కాదని.. స్టేషన్‌లో ప్రతిపక్షమే లేదని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అన్ని రంగాలలో సంపూర్ణస్థాయిలో అభివృద్ధి చెందేవిధంగా కార్యదీక్షతో పనిచేస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని ఖిలాషాపురం గ్రామం వద్దగల రైతువేదిక వద్ద ఆదివారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేలు పట్టణాలలో కాకుండా ప్రజలతోనే ఉండాలన్న ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రగతి నివేదన యాత్ర ద్వారా ఇంటింటికి తిరుగుతూ ప్రజాసమస్యలు అడిగి తెలుసుకుంటున్నానని తెలిపారు. అభివృద్ధి అనేది ఒక్కరోజులో జరిగేది కాదని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. కొందరు తమ సొంత ప్రయోజనాలకోసం గ్రామాలను అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే రాజయ్య విఫలమయ్యాడని నిరాధారమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రైతు సంక్షేమ యాత్రలో భాగంగా రైతులకోసం గతంలో పదిరోజులు, దళితులు ఆర్థికాభివృద్ధిలో భాగంగా దళితుల కోసం పదిరోజులు విద్యార్థుల కోసం హాస్టల్ నిద్రలో భాగంగా పదిరోజులు పల్లెనిద్రలు చేసినట్లు తెలపారు. నియోజకవర్గానికి గృహలక్ష్మి పథకం కింద మూడువేల ఇండ్లు మంజూరయ్యాయని, ఇళ్లనిర్మాణంకోసం ప్రభుత్వం రూ.3లక్షలు అందిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో వారాల రమేష్, ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, ముసిపట్ల విజయ్, డి.మహిపాల్‌రెడ్డి, రాజయ్య, శివరాత్రి రాజు, యాదగిరి, శంకర్, వీరస్వామి, సునీత, రమ్య, కమలాకర్‌గౌడ్, యాకస్వామి, బండికుమార్ పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణ సాధనకై మాదిగ జాతి ఏకతాటిపైకి రావాలి



స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 18 ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన అన్ని పార్టీలకు మద్దతు ఇచ్చిన మాదిగలను పార్టీలన్నీ మోసం చేశాయని పాలకులకు తగిన గుణపాఠం చెప్పేందుకు మాదిగ యువత ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని భుజాలకెత్తుకుని పోరాటాన్ని తీవ్రతరం చేయాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆదివారం మండలంలోని చాగల్లులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యోగాల ప్రక్రియ జరుగుతున్న ఈసందర్భంలో ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వలన మాదిగ, మాదిగ ఉపకులాలకు ఉద్యోగాల్లో న్యాయబద్ధంగా రావాల్సిన వాటా దక్కక దగాకు గురవుతున్నారన్నారు. పాలకులు నిర్లక్ష్యం చేయకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి పార్లమెంట్‌లో బిల్లుపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వస్తే వందరోజుల్లో వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ తొమ్మిదేళ్లు గడుస్తున్నా పరిష్కారం చూపెట్టకుండా నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. జాతి ఏకతాటి మీదకు వచ్చి జరుగుతున్న పోరాటాల్లో భాగం కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ హన్మకొండ జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్ మాదిగ, మండల ఇన్‌చార్జి గోవిందు ఇసాక్, బాలస్వామి, గుర్రం రాజు, మహేష్, రాకేష్, శ్రీధర్, నవీన్, ప్రశాంత్, ప్రభాకర్, అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా మంచినీళ్ల పండుగ



స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 18 (ప్రభాతవార్త) :
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో మంచినీళ్ల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇప్పగూడెం గ్రామంలో నీళ్లట్యాంకులను శుభ్రం చేసి పూజలు చేశారు. అనంతరం మిషన్‌భగీరథ వాటర్‌మెన్ శ్రీకాంత్‌ను గ్రామపంచాయతీ వాటర్ మెన్ శ్రీను, రాజులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఏపీఎం కవిత, ఉపసర్పంచ్ పోకల లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్, వార్డుసభ్యులు, కారోబార్ శ్రీనివాస్ పాల్గొన్నారు. అదేవిధంగా తానేదార్ పల్లి గ్రామంలో ప్రత్యేకాధికారి చింతల రజిత, సర్పంచన గాదె చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, వీవోఏలు పావని, రజనిలు నీళ్ల ట్యాంకును శుభ్రం చేసి పూజలు చేశారు. ఒతరం వాటర్‌మెన్ గాదె బాబును శాలువాతో సన్మానించి మెమెంటో అందచేశారు.


## దివ్యాంగుల సేవాసమితి జిల్లా అధ్యక్షుడిగా రావుల



పాలకుర్తి, జూన్ 18 (ప్రభాతవార్త) :
దివ్యాంగుల సేవాసమితి జనగామ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన రావుల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు యండి.మున్నా ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలో జరిగిన సమావేశంలో మండలానికి చెందిన రావుల సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడిగా మల్లంపల్లి గ్రామానికి చెందిన దిండిగాల వెంకన్న జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ జనగామ జిల్లాలోని వికలాంగుల హక్కుల కోసం వారి సమస్యలపట్ల తనవంతు పోరాటం చేస్తానని ఆయన చెప్పారు. తన నియామకానికి సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ మున్నా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వదిగం ఆంజనేయులు, జిల్లా నియోజకవర్గ మండలాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పలు పార్టీల నేతలు

కొడకండ్ల, జూన్ 18 (ప్రభాతవార్త) :
మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఐదవ వార్డు సభ్యులు పొడిశెట్టి వీరస్వామి అనారోగ్యంతో మరణించగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మండల యూత్‌కాంగ్రెస్ నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పేరం లక్ష్మీ శ్యామ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, సోమనర్సయ్య, ధరావత్ రాజేశ్‌నాయక్, మసురం రవీందర్ పాల్గొన్నారు. అదేవిధంగా వీరస్వామిని మండలపార్టీ అధ్యక్షుడు సిందెరామోజీ, మేటి సోమరాములు, దేశగాని సతీష్‌గౌడ్, మందుల మల్లేశ్, పనస రాజు, శ్రీశైలం, శోభన్, మల్లన్న, రాందాస్ తదితరులు పరామర్శించారు.



## బీసీల పోరాట ఫలితమే నిరంతర ప్రక్రియ




నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :
బీసీల పోరాట ఫలితంగానే బీసీలకు లక్ష రూపాయల సాయం నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం ప్రకటించిందని, బీసీ పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ పోశెట్టి అన్నారు. బీసీ రుణసాయం నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా భైంసా పట్టణంలో పత్రికా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు రుణసాయం నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం ప్రకటించడానికి స్వాగతిస్తున్నామని ఆదేవిధంగా కొన్ని కులాలకు కాకుండా బీసీలోని అన్ని కులాలకు రుణసాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీల పోరాటానికి తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకుందని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలోనే బీసీ ఓట్లను కాపాడుకోవడానికి ఇలాంటి కపట ప్రేమను చూపిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలపై నిజమైన ప్రేమ ఉంటే బీసీబంధు పథకాన్ని అమలు చేయాలని, రానున్న ఎన్నికలలో బీసీలకు 60 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కిష్టయ్య, ఎల్లప్ప, గురప్ప, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లిలో ఘనంగా మంచినీళ్ళ పండుగ




జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:
జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో మంచినీళ్ళ పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మిషన్ భగీరథ మంచినీళ్ళ పండుగ సందర్భంగా గ్రామంలో గ్రామ సర్పంచ్ మూగల పరుశురాములు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పంచాయతీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మంచినీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిఎం కేసీఆర్ పటిష్టమైన చర్యలు తీసుకున్నారని అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించి తెలంగాణ ప్రజల కష్టాలు తీర్చిన ఘనత సిఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరుశురాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఖరాటే దినోత్సవం



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :
నిర్మల్ పట్టణంలో తెలంగాణ ఖరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ కరాటే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లితండ్రుల సమక్షంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరిపారు. శిక్షకులు అమ్ముల భూషణ్ ప్రపంచ స్థాయిలో కరాటే విద్య ప్రాచుర్యం పొంది, ప్రఖ్యాతిగాంచిన కళగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## జర్నలిస్టుల ఇళ్లస్థలాలకోసం ఎమ్మెల్యేకు వినతి



రఘునాథపల్లి, జూన్ 18 (ప్రభాతవార్త) :
ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఇళ్లస్థలాల మంజూరు కొరకు ఆదివారం మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులంతా కలిసి మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో ప్రగతి నివేదన యాత్రలో ఉన్న ఎమ్మెల్యే రాజయ్యను రైతు వేదిక వద్ద మర్యాదపూర్వకంగా మండలంలోని జర్నలిస్టులు అంతా కలిసి వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాల మంజూరు చేయాలని వినతిపత్రం అందించారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే జర్నలిస్టులందరికి ఇళ్లస్థలాలు మంజూరు అయ్యేలా చర్యలు చేపడుతానని ఆయన స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం రఘునాథపల్లి మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు రాజయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## బాధిత కుటుంబానికి మహత్మా హెల్పింగ్‌హ్యాండ్స్ చేయూత



పాలకుర్తి, జూన్ 18 (ప్రభాతవార్త) :
మండలకేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారి అభిసారిక అనారోగ్యంతో ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబానికి మహత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గంటా రవీందర్ రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు మహత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఉన్నత పాఠశాల హెచ్ఎం పి.నర్సయ్య, బీఆర్ఎస్ యువజన మండల నాయకులు గజ్జి సంతోష్‌కుమార్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చిలువేరు గణేష్, గుగ్గిళ్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఖరాటే దినోత్సవం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :
నిర్మల్ పట్టణంలో తెలంగాణ ఖరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ కరాటే దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. విద్యార్థు లు, తల్లితండ్రుల సమక్షంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరిపారు. శిక్షకులు అమ్ముల భూషణ్ ప్రపంచ స్థాయిలో కరాటే విద్య ప్రాచుర్యం పొంది, ప్రఖ్యాతిగాంచిన కళగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మానవ మనుగడకు మార్క్సిజమే పరిష్కారం

*భూపాలపల్లి, జూన్18, ప్రభాతవార్త*




మానవ మనుగడకు మార్క్సిజమే పరిష్కారం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, బుర్రి ప్రసాద్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీపీఎం కమిటీ ఆద్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా ఆదివారం హాజరైన ప్రతినిధులకు తరగతులు నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు, రాష్ట్ర పరిస్థితుల గురించి బోదించారు. ఈనెల 19న ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు, ఈనెల 27 వరకు ప్రజా సంఘాల బస్ యాత్ర నిర్వహించనున్నందున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకులు చెన్నూరి రమేష్, వెలిశెట్టి రాజయ్య, చింతల రజనీకాంత్, ప్రీతి, శ్రీకాంత్, శంకర్, రాజేందర్, మల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

## ఎల్‌బి నగర్‌లో సీసీ కెమెరాల ప్రారంభం

*భూపాలపల్లి, జూన్18, ప్రభాతవార్త*



భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్‌బినగర్ మూడవ లైన్‌లో ఆదివారం సీసీ కెమెరాలను సీఐ రాంనర్సింహారెడ్డి ప్రారంభించిన అనంతరం కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. కాలనీ వాసులు ముందుకు వచ్చి ఆరు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా సీఐ ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా సీఐ రాంనర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సీసీ కెమెరాల వలన నేరాలను నిరోదించటం జరుగుతుందని అన్నారు.

## మేదరి సంఘ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి పరామర్శ

*గణపురం, జూన్ 18, ప్రభాతవార్త*

గణపురం మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మేదరి సంఘం గణపురం మండల అధ్యక్షుడు చంద ప్రసాద్ తండ్రి లక్ష్మీనారాయణ మృతి చెందాడు. కాగా 5వ రోజు కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం, భూపాలపల్లి, కాటారం, గణపురం, మల్హర్ రావు మండలాల మేదరి సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో పాటు అనుబంధ సంఘాల నాయకులు, కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈమేరకు జిల్లా అధ్యక్షులు గైని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీ, జిల్లా కోశాధికారి పర్ల రమేష్‌లు మృతుడు లక్ష్మీనారాయణ ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా కుల సంఘం ఆధ్వర్యంలో అందరూ కలసికట్టుగా అన్యోన్యతతో అందరూ ఏకతాటిపైకి వచ్చి 5వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించి, లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్యపడొద్దని, అండగా ఉంటామని వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈపరామర్శ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా గౌరవ అధ్యక్షులు రేపాల లక్ష్మయ్య, భూపాలపల్లి, కాటారం మండలాల అధ్యక్షులు గైని చంద్రశేఖర్, పాడి రాజయ్య, , గణపురం మండల ప్రధాన కార్యదర్శి కూచనపల్లి శ్రీధర్, తదితరులున్నారు.

# ఎన్నికలు ఎప్పుడోచ్చినా సిద్ధమే

*భూపాలపల్లి, జూన్18, ప్రభాతవార్త*



సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్దంగా ఉన్నట్లు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అద్యక్షులు బి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ కెంగర్ల మల్లయ్య వెల్లడించారు. కొత్తగూడెంలోని ఇల్లందు క్లబ్‌లో ఆదివారం యూనియన్ కేంద్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం హోదాలో టీబీజీకేఎస్ కార్మికులకు సంబందించిన అనేక హక్కులను సాధించటం జరిగిందని అన్నారు. కారుణ్య నియామకాలు, లాభాల వాట పెంపు, తెలంగాణ ఇంక్రిమెంట్, 10 లక్షల వడ్డీ లేని రుణం, బదిలీ వర్కర్‌లకు జనరల్ మజ్దూర్‌లుగా అవకాశం, యూనిఫాం, పిఎంఈ మస్టర్, కార్పోరేట్ వైద్యం వంటి అనేక హక్కులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చొరవతో సాధించుకోవటం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, నాయకులు మెతుకుపల్లి సమ్మిరెడ్డి, వారణాసి గౌరిపతిశర్మ, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

*రేగొండ రూరల్, జూన్ 18, ప్రభాతవార్త*



వారంతా చిన్ననాటి స్నేహితులు. కలిసి మెలసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాల్లో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించి పోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నలవాలని సంకల్పించుకొని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించుకున్నారు. ఈమేరకు కొంత నగదు సేకరించి మిత్రుడి భార్యకు అందించారు. వివరాల్లోకి వెళితే..మండలంలోని భీమ్‌నగర్ తండాకు చెందిన బానోతు యాకుబ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా రేగొండ మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1998-1999దపవ తరగతి చదువుకున్న యాకుబ్ తోటి మిత్రులంతా కలిసి ఆదివారం మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తోటి స్నేహితుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రూ.13ఐదు వందత నగదును మృతిని భార్యకు అందించారు. మృతుడు యాకుబ్ బాల్య మిత్రులు తోట అనూష, హైమవతి, సుమత, మాధవి, భూక్య రాజు, గోపు రామ్‌రెడ్డి, కట్ల అశోక్, మేకల తిరుపతి, మలహల్ రావు, భూక్య వెంకటేష్, మేకల రాజేందర్, శీలం ఓంకార్, క్యాతం శేఖర్, రత్న రమేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*రేగొండ రూరల్, జూన్ 18, ప్రభాతవార్త*

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం పాఠశాల ఆవరణలో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో అప్పటి ఉపాధ్యాయులు బండి రాజమౌళి, తాటికొండ దామోదర్, ఏనగల సంపత్ కుమార్, సిద్ధోజి రామబ్రహ్మంలు పాల్గొని మాట్లాడారు. ఈపాఠశాలలో చదివి 18ఏండ్లు అవుతున్న గత స్మృతులు గుర్తుంచుకొని పాఠశాలలో సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా వివిధ వృత్తులలో, ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. తమ వయస్సును మరిచి పాటలు పాడి, ఆటలు ఆడుకున్నారు. చదువుకున్న పాఠశాలలో కలియతిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ కుటుంబ నేపథ్యాలను, కష్టసుఖాలను ఒకరికొకకరు పంచుకున్నారు. పూర్వ విద్యార్థులలో ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులలో ఉన్న మిత్రులకు సహాయ సహకారాలను అందించాలని తీర్మానించుకున్నారు. పూర్వ విద్యార్థులు కోలేపాక సురేష్, తూర్పాటి మల్లేష్, సామల నరేందర్, రాజశేఖర్, జీవన్, రాంబాబు, శ్రీనివాస్, సంధ్య, నిరోషా, శైలజ, సరిత, సోని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## గడువు పెంచి ప్రభుత్వం న్యాయం చేకూర్చాలి

### -మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్

*గణపురం, జూన్ 18, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కుల వృత్తులకు రూ.లక్ష పూర్తి స్థాయి సబ్సిడీలో వయస్సు పరిమితి లేకుండా అలాగే గడువును పెంచి న్యాయం చేకూర్చాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం అధ్యక్షుడు గైని రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గణపురం మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో గణపురం మండల మేదరి సంఘం అధ్యక్షులు చంద ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మేదరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీ, జిల్లా కోశాధికారి పర్ల రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు రేపాల లక్ష్మయ్య, జిల్లా అనుబంధ, మండల నాయకులతో కలిసి ఆదివారం జిల్లా అధ్యక్షులు గైని రమేష్‌మాట్లాడారు. కుల వృత్తుల రుణాల ప్రక్రియలో కులము, ఆదాయం ధృవీకరణ పత్రాలు చేసుకోవడంలో మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు వెళ్లిన దరఖాస్తుదారులు సర్వర్‌లు మోరాయించడం మూలంగా తీవ్ర నిరాశతో వెనుదిరిగి పోతున్నారన్నారు. అదేవిధంగా సంబంధిత వెబ్‌సైట్ కూడా ఆన్‌లైన్ ప్రక్రియ చేసుకునేందుకు అనుకూలించక పోవడంతో దరఖాస్తుదారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. దీంతో ప్రభుత్వం విధించిన గడువుకు దరఖాస్తు చేసుకునేందుకు వీలుకాక అనేక మంది గంపెడు ఆశతో ఉన్న వారంతా ధృవీకరణ పత్రాలు గడువు లోగా కాకపోవడంతో నిరాశతో మిన్నకుంటున్నారు. మరోవైపు సంబంధిత అధికారులు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో నిమగ్నమై ఉండి వారికి తీరిక దొరకక కొంతమేరకు ఆలస్యం కూడా అవుతుందన్నారు. కులు వృత్తులను బతికించేందుకు, జీవం పోసేందుకు ఎంతో ఉన్నతమైన ఆశయంతో చేపట్టినటువంటి ఆర్థిక సాయం అందించే కార్యక్రమం నీరుగారి పోయే అవకాశం ఉందన్నారు. ఇలాంటి చర్యలు ఇలానే కొనసాగితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనుమరుగై పోతున్న కులవృత్తులకు జీవం పోయాలనే ఆశయం ఏమాత్రం నెరవేరకుండా బతికి బట్ట కట్టలేదన్నారు. జిల్లాలో మేదరి కుల వృత్తుల్లో ఉన్న వారు ఎక్కువ శాతం నిరక్షరాస్యులే అధికంగా ఉన్నారని, వారికి ధృవీకరణ పత్రాలు చేసుకోవడం, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడంలో కొంత జాప్యం జరుగుతుందని కావున రాష్ట్ర ప్రభుత్వం ఈవిషయంలో పునరాలోచించి ప్రతి ఒక్క నిరుపేద కుటుంబం లబ్ది పొందే వీలుగా దరఖాస్తు గడువును మరో 15రోజుల వరకు పెంపొందిస్తు కుల వృత్తులపై ఆధారపడి బతుకున్న బడుగు జీవుల బలీయమైన కోరిక నెరవేర్చుడంలో కొంత ఊరట కల్పించినట్లు అవుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు జిల్లా గౌరవ అధ్యక్షులు రేపాల లక్ష్మయ్య, భూపాలపల్లి, కాటారం మండలాల అధ్యక్షులు గైని చంద్రశేఖర్, పాడి రాజయ్య, ఉద్యోగ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింత రాజు, గణపురం మండల ప్రధాన కార్యదర్శి కూచనపల్లి శ్రీధర్, జిల్లా, మండలాల నాయకులు కూచనపల్లి రాజయ్య, చంద రాజు, చంద రవీందర్, పట్వారి శేఖర్ బాబు, శేర్ల రమేష్, మధిర వెంకటేశ్వర్లు, కులసంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బస్సుయాత్రకు భారీగా బయలుదేరిన సిపిఎం శ్రేణులు



*గార్ల, జూన్18 ప్రభాతవార్త:*
గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇండ్లస్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తు ప్రజాసంఘాల ఆద్వర్యంలో ఆదివారం మానుకోట పట్టణంలో చేపట్టిన బస్సు యాత్ర ప్రారంభ సభకు మండలపరిధి నుండి సిపిఎం శ్రేణులు భారిసంఖ్యలలో బయలుదేరారు. ఈసందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతు రాష్ట్రప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అర్హులైనవారికి ఇండ్లస్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తామని నమ్మబలికి నేటికి అమలు చేయడం లేదని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే పట్టించుకోని ప్రభుత్వ అధికారులు పేదలపై జులుం ప్రదర్శించడం ధారుణమన్నారు. ప్రభుత్వం తక్షణమే గృహలక్ష్మీ పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పినిరెడ్డిగూడెం, బుద్దారం, ముల్కనూరు, సీతంపేట, నగరం, గోపాలపురం, గార్ల, తదితర గ్రామాల సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు, సంఘాల జిల్లా, మండల కమిటి నాయకులు కందునూరి కవిత, భూక్య హరినాయక్, మేదరమెట్ల గిరిప్రసాద్, గడ్డిపాటి రాజారావు, వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, కందునూరి ఈశ్వరలింగం, ఇమ్మడి గోవిందు, అలవాల సత్యవతి, వీరస్వామి, ఎల్లయ్య, నాగమణి, మౌలానా, శ్రీను, బాబు, డివైఎఫ్ఐ నాయకులు కొండయ్య, వార్డుసభ్యురాలు ఝాన్సి, ప్రజాసాంఘాల నాయకులు, తదితరులున్నారు.,

## ఉత్తమ మున్సిపల్ ఛైర్మన్‌గా దమ్మాలపాటి

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించిన జిల్లా స్థాయి అవార్డుల్లో హరితహారంలో ఇల్లెందు పట్టణం అగ్రగామిగా నిలవడంతో ఉత్తమ మున్సిపల్ ఛైర్మన్‌గా దమ్మాలపాటి వెంకటేశ్వరరావును ఎంపిక చేసింది. జిల్లా వ్యాప్తగా వివిధ విభాగాల్లో పదిమందిని ఎంపిక చేసిన వారిలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ ఉండటం విశేషం. 19న జరిగే హరితహారం ఉత్సవంలో రాష్ట్ర అటవీశాఖమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డును తీసుకోనున్నారు.

## కోయగూడెం ఉపరితల గనిలో పర్యటించిన డైరెక్టర్ (పీపీ)



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ జి.వెంకటేశ్వరరెడ్డి ఆదివార ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం ఉపరితలగనిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఓసీలో పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. రోజువారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జీఎం ఎం.షాలేంరాజును అడి తెలుసుకున్నారు. డైరెక్టర్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించాలని, వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఉపరితల గనుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలని, సంస్థ నిర్ధేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని తెలిపారు. ఆయన వెంట జీఎం ఎం.షాలేమురాజు, కేఓసీ పీవో ఎన్‌వీఆర్ ప్రహ్లాద్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి ఉన్నారు.

## మల్లయ్యయాదవ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 18:*
అనుముల మండలం పులిమామిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొట్టే మల్లయ్యయాదవ్ మృతి కుటుంబ సభ్యులకు, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. అదివారం మల్లయ్యయాదవ్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## జేఈఈ అద్వాన్స్‌డ్ ఫలితాల్లో మెరిసిన ప్రభుత్వ జూనియర్‌కళాశాల విద్యార్థి

*గార్ల, జూన్18 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన బాణోత్ ఆకాష్ జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఆల్‌ఇండియా ఎస్టి విభాగంలో 142వ ర్యాంకును సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రూపన్ గోవిందరావు తెలిపారు. మండలానికి చెందిన సాధారణ కుటుంబం గల బాణోత్ కిషన్ నీల దంపతుల కుమారుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియేట్ మంచి మార్కులతో పూర్తి చేసి జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలలో మంచి ర్యాంకును సాధించి దేశ,రాష్ట్రవ్యాప్తంగా కళాశాల పేరును నిలబెట్టాడని అన్నారు. 142ర్యాంకును సాధించిన ఆకాష్‌ను కళాశాల అద్యాపకులతో కలిసి అభినందించి ఐఐటిలో సీటు సాధిస్తాడని, భవిష్యత్‌లో ఉన్నతవిద్యపూర్తి చేసి ఉన్నతస్థాయిలో నిలబడతాడని అందుకు కళాశాల తరుపున గర్వంగా ఉందని సూచించారు. కళాశాల అడ్మిషన్లు జరుగుచున్నవని, లక్షల రూపాయలు వెచ్చించి కార్పోరేట్ కళాశాల చదివించడం కన్నా ఆకాష్ ప్రతిభను గుర్తించి ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్యలభిస్తుందని విజ్ఞులైన తల్లిదండ్రులు ఆలోచన చేయాలని ఆయన కోరారు. ఆకాష్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రుల, కళాశాల పేరును నిలబెట్టాలని సూచించారు.

## మృతుడి కుటుంబానికి తోటి స్నేహితుల ఆర్ధిక చేయూత



*గార్ల, జూన్18 ప్రభాతవార్త:*
ఇటివల వడదెబ్బకు గురై మృతి చెందిన మండల కేంద్రంలోని ఇంధిరానగర్ కాలనీకి చెందిన తడికమల్ల శ్రీను కుటుంబానికి స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1992లో 10వ తరగతి కలిసి చదువుకున్న తోటి స్నేహితులు ఆర్ధిక సహాయం అందించారు. ఆదివారం దశదిన కర్మల సందర్భంగా తోటి స్నేహితులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా మృతుడి కుటుంబానికి 23,500 రూపాయలను అందజేసి ఆర్ధికంగా ఆదుకున్నారు. కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఆర్ధికంగా చేయూత నందించిన తోటి స్నేహితులను కాలనీవాసులు మెచ్చుకొని అభినందించారు. ఈకార్యక్రమంలో తోటి స్నేహితులు కోట సత్యనారాయణ, మోత్కూరి విద్యాసాగర్, వెంగలి మోహన్‌రావు, హెచ్.రవి, ఉప్పలయ్య, శ్రీను, మృతుడి కుమారులు దినేష్, నితిన్, తదితరులున్నారు.

*నివాళ్ళు అర్పించిన పాలడుగు భాస్కర్:*
మండలంలోని ఇంధిరానగర్ కాలనీకి చెందిన సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మృతుడు తడికమల్ల శ్రీను దశదిన కర్మలలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. సింగరేణి కాలరీ విశ్రాంత ఉద్యోగి అన్నం శ్రీనివాస్, ప్రముఖులు కందునూరి ఈశ్వరలింగం, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## సంవృద్ధిగా వానలు కురవాలని పూజలు

*గార్ల, జూన్18 ప్రభాతవార్త:*
జూన్‌నెల మృగశిర కార్తె జొరబడినా నేటికి వర్షాలు కురవడం లేదని నిప్పుల కుంపటిగా వడగాలితో ఎండలు మండిపోతున్నాయని, వానదేవుడు కరుణించి సంమృద్ధిగా వానలు కురవాలని గ్రామాలలో గిరిజనులు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం మండల పరిధి చిన్నకిష్టాపురం గ్రామంలో గ్రామస్తులు గ్రామదేవతలకు పసుపుకుంకుమలు, వేపమండలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనికి తోడు వర్షాలు దూరంగా ఉంటే కప్పలకు పెళ్ళిచేయడం, నీళ్ళు పోయడం ఆనవాయితీగా చేసి నిప్పులకుంపటిగా కాస్తున్న ఎండలకు ప్రజలు అల్లాడిపోతున్నారని ఇకనైనా కరుణించి వానలు కురవాలని వానదేవుడికి మొక్కి వేడుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు ఎం.మాన్‌సింగ్, ఎం.సురేష్, బలరాం, గోవర్ధన్, బీక్యా, శంకర్, లాల్‌సింగ్, నీలాదేవి, హచ్చి, రాధ, శాంతి, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## జాతీయ మానవహక్కుల కమిటీ సభ్యునిగా గోపినాధ్

*మహబూబాబాద్, జూన్18, ప్రభాతవార్త*



జాతీయ మానవహక్కుల కమిటీ సభ్యునిగా వాంకుడోతు గోపినాధ్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆదివారం జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ రమేష్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరుగగా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటి శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎలకంటి రాజులు హాజరై నూతన జిల్లా కమిటీని ప్రకటించారు. మహబూబాబాద్ కమిటీ జిల్లా అధ్యక్షునిగా బానోత్ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల కృష్ణయ్య, ఉపాధ్యక్షునిగా భూక్య కృష్ణ, కరణం సిద్దు, ప్రచార కార్యదర్శిగా విలాసకవి రజినిలను ఎంపిక చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ.. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా సంస్థ బలోపెతం కోసం పేద ప్రజల సమస్యల పరిష్కారమే ద్యేయంగా ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ రాష్ట్ర ఈసి సభ్యుడు గోపినాధ్, జిల్లా అధ్యక్షుడు బానోత్ రమేష్‌లు మాట్లాడుతూ.. ప్రజాసేవలో మా వంతు సహాయ సహకారాలను అందిస్తామని, మాపై నమ్మకముంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి



*కురవి, జూన్18, ప్రభాతవార్త*
కురవి మండలకేంద్రంలోని శ్రీభద్రకాళిసమేత వీరభద్రస్వామివారి ఆలయంలో హైకోర్టు జడ్జి తుకారం ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించి ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్‌శర్మ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జడ్జి చంద్రశేఖరప్రసాద్, కురవి ఆలయ అర్చకులు శ్రీనివాస్, విజయ్‌కుమార్, తేజశర్మ, శివశర్మ, ఆలయ సిబ్బంది రవి, న్యాయమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దతండా గ్రామపంచాయతీకి శంకుస్థాపన



*కురవి, జూన్18, ప్రభాతవార్త*
మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామశివారు పెద్దతండా గ్రామపంచాయతీకి నూతన భవన నిర్మాణాన్ని మంజూరు చేయగా ఆదివారం సర్పంచ్ వనజాశ్రీరాం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కిషన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# భూ అక్రమాలను అరికట్టేందుకే ధరణి

## -బిఆర్ఎస్

### -కాంగ్రెస్ ప్రభుత్వంలోనే భూ ఖబ్జాలకు పాల్పడ్డారు

నెల్లికుదురు, జూన్ 18, ప్రభాతవార్త



తెలంగాణలో భూ అక్రమాలను అరికట్టేందుకే తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని బిఅర్ఎస్ మండల వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్‌తోపాటు పలువురు నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....తెలంగాణలో భూ అక్రమాలను అరికట్టేందుకే ప్రజానాయకుడు మహానీయుడు ముఖ్యమంత్రి కేసిఅర్ ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి, డిజిటల్ పాసుపుస్తకాలను అందచేసిన ఘనత బిఅర్ఎస్ ప్రభుత్వానిదే అని, కానీ కాంగ్రేస్ నాయకులు ధరణిలోని మంచిని గ్రహించక అవాక్కులు, చవాక్కులు పలుతున్నారని ప్రజలకు నచ్చిన ధరణి కేవలం కాంగ్రేస్ పార్టీ వారికి మాత్రమే ఎందుకు నచ్చడం లేదని ప్రశ్నించారు ? ప్రజలు నచ్చి, మెచ్చిన ధరణిపై ప్రజాక్షేత్రంలో ఎక్కడైన బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, శుక్రవారం కాంగ్రేస్ పార్టీ నాయకులు ప్రెస్‌మీట్ ద్వార ధరణి రద్దు చేయాలని ఈ విషయంలో బిఅర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు సిద్దామా..! అన్న కాంగ్రేస్ నాయకులకు ప్రతి సవాల్ విసిరారు. పట్టా కాలం, కాస్తు కాలం ఉండటంతో ఇబ్బం దులు ఎర్పడుతున్నాయని ప్రజల అభ్యర్దన మేరకే ధరణిలో కాస్తుకాలంను తొలగించిన విషయంను కాంగ్రేస్ నాయకులు తెలుసుకుని మాట్లాడాలన్నారు. భూ యజమాని వేలిముద్ర వేస్తెనే కదా మరోకరికి భూమి రిజిస్టేషన్ అయ్యేది, ఇందులో ధరణితో ఇబ్బంది ఏముందో మీకే తెలియాలన్నారు. గతంలో భూ యజమానులు వివిద సవరణల నిమిత్తం తహాశీల్దార్ కార్యాలయాల చుట్ట తిరిగేవారు ఇప్పుడు ఏరైతన్నా తిరుగుతున్నారనా అని చమత్కరించారు. ఇది కేవలం బిఅర్ఎస్ ప్రభుత్వంనకు ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ఓర్చుకోలేకనే ధరణి పేరుతో ప్రభుత్వాన్ని బదునాం చేయాలని చూస్తున్నారని, ధరణి పోర్టల్ గురించి మాట్లాడే నైతికహాక్కు కాంగ్రేస్ నాయకులకు లేదన్నారు.

## భూ ఖబ్జాలకు పాల్పడ్డది కాంగ్రేస్ పార్టీ నాయకులే

### - వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్

కాంగ్రేస్ ప్రభుత్వం హాయంలో తిమ్మిని బొమ్మి, బొమ్మిని తిమ్మి చేసి చేరువులను సైతం ఖబ్జా చేసింది కాంగ్రేస్ పార్టీ నాయకులైనా మీరు కాదా అని...శుక్రవారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాజీ జడ్పిటీసి వెంకటేశ్వర్లు కాదా అన్నారు. కునాయికుంట చేర్వులో 4 ఎకరాలు, 34సర్వే నెంబర్‌తోపాటు, మండల కేంద్రం నెల్లికుదురులో ఇప్పటి తహాశీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న 374సరే నెంబర్‌లో ఖబ్జా చేసింది నిజం కాదా అన్నారు. మీరు కబ్జాలు చేసి, అభం, శుభం తెలియని బిఅర్ఎస్ పార్టీ నాయకులు ఖబ్జాలకు పాల్పడతున్నారని చెప్పడం మంచి పద్దతి కాదన్నారు. మా వద్ద మీరు కబ్జాలు చేసిన భూముల పూర్తి అదారాలు ఉన్నాయి, దమ్ముంటే బిఅర్ఎస్ పార్టీ నాయకులపై అనవసర ఆరోపనలపై చేయకుండా అదారాలతో అంబేడ్కర్ సెంటర్‌వద్దకు చర్చకు సిద్దమా అన్నారు. ఇప్పటికైనా మా ఎంపి, ఎమ్మెల్యే, జడ్పిటీసిలపై కాంగ్రేస్ నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను అపాలని, లేని యెడల బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండి రహిమాన్, వెన్నాకుల శ్రీనివాస్, ఎచ్ అశ్విన్, ఆదిరెడ్డి, బొల్లు లింగమూర్తి, ఎడ్ల మహేష్, జెల్ల ఉపేందర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మృత దేహానికి నివాళులర్పించిన జడ్పిటీసి

నెల్లికుదురు, జూన్ 18, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెందిన బిఅర్ఎస్ నాయకులు దర్శనం ప్రవీన్, ప్రశాంత్‌ల తండ్రి దర్శనం సోమయ్య అకాల మృతిచెందటంతో స్దానిక జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి మృత దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళదించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణకొత్తపెల్లి ఎంపిటీసి, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, పార్టీ వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, బండారి శ్రీనివాస్‌రెడ్డి, దాసరి ప్రకాష్, కుమార్, ఎడ్ల మహేష్, కారుపోతుల సుమన్‌గౌడ్, బొల్లు లింగమూర్తి యాదవ్, జెల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గెలుపుకోసం యువత నడుం బిగించాలి

### - యూత్ కాంగ్రేస్

నెల్లికుదురు, జూన్ 18, ప్రభాతవార్త



రాబోవు ఎన్నికల్లో వచ్చే ప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వం రాబోతుందని, పార్టీ గెలుపుకోసం యువత నడుం బిగించాలని మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు గోగుల అశోక్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ....వచ్చే ఎన్నికల్లో స్ధానిక నాయకుడికి టికెట్ కేటాయించాలని, టికెట్ తెచ్చుకున్న నాయకుని గెలుపుకు యువత అన్ని తామై ముందుండి గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, శ్రీనివాస్, బాస్కర్, వీరన్న, యాకన్న, శివ, ఉపేందర్, వీర, ప్రశాంత్, రాజేందర్, వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ గుడికి విరాళం

నెల్లికుదురు, జూన్ 18, ప్రభాతవార్త



మండలంలోని రావిరాల గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ గుడికి నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలాజీ నాయక్ రూ. 5116 ను ఆదివారం గ్రామానికి చెందిన కుల పెద్దలకు అందచేశారు. అనంతరం బాలాజీ మాట్లాడుతూ....తల్లి గంగమ్మ తాను వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు కత్తుల క్రిష్ణ, బండపల్లి క్రిష్ణ, అశోక్, సాగర్, సతీష్, శ్రీనివాస్, మహేష్, రేవంత్, సంతోష్, బాస్కర్, వీరన్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సురక్షిత మంచినీరు అందించడమే లక్ష్యం

నర్సింహులపేట, జూన్ 18, ప్రభాతవార్త



తెలంగాణ ప్రజలకు సురక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసిఅర్ ప్రభుత్వం పనిచేస్తుందని సర్పంచ్ రజితరాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాల్లో త్రాగునీటి పండుగలో బాగంగా స్ధానిక గ్రామపంచాయతీ నుండి బారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....రాష్ట్ర రాకముందు మంచినీటి సమస్య బాగా ఉండేదని, ముఖ్యమంత్రి ముందు చూపుతో ప్రవేశపెట్టిన మిషిన్‌బగీరథ పథకంతో మంచినీటి సమస్య తీరిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి, మిషన్ బగీరథ ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపిఓ భూపాల్‌రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయానికి ఆషాడం

### - భక్తులు లేక వెలవెలబోతున్న క్యూలైన్లు

వేములవాడ, ప్రభాతవార్త :

ఆషాడమాసం ప్రారంభమవడంతో పవిత్ర పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయం భక్తులు లేక వెలవెలబోయింది. ఆలయంలోని క్యూలైన్లన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. నిరంతరం భక్తజన సందడిగా కనిపించే ఆలయం నెలరోజుల పాటు ఆషాడమాసం కొనసాగనుండడంతో ఆలయం ఆవరణ, పరిసర ప్రాంతాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

## రుణమాఫీ పథకాన్ని తక్షణమే అమలు చేయాలి

నర్సింహులపేట, జూన్ 18, ప్రభాతవార్త

గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీల మేరకు రుణమాఫీ పథకాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మోహాన్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఒక్కటైన రూ.1లక్ష రుణమాఫీ పథకాన్ని ఏలాంటి షరతులు లేకుండా మాఫీ చేసి, కొత్త పంటరుణాలు ఇవ్వాలన్నారు.

## పూర్వ విద్యార్ధుల సమ్మేళనం

ఇనుగుర్తి, జూన్ 18, ప్రభాతవార్త



దాదాపు 35 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్ధులు మండల కేంద్రానికి చెందిన జడ్పిఎస్ఎస్ పాఠశాలలో ఆదివారం 1987..1988 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్ధులు సమ్మేళనం నిర్వహించుకుని వారివారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్దానిక సర్పంచ్ దార్ల రాంమూర్తి మాట్లాడుతూ....గురువులు నేర్పిన విద్యతో క్రమశిక్షణాయుతమైన ఉద్యోగాలు సంపాందించి ఆర్దికంగా ఎదిగి, సమాజానికి సేవ చేసినప్పుడు సార్దకత ఉంటుందన్నారు. అనంతరం ఉపాద్యాయులు సత్తయ్య, రెహమాన్, నారారాయణలకు పూర్వ విద్యార్ధులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్ధులు బైరు శ్రీనివాస్, గంజి శ్రీనివాస్ రెడ్డి, పెండ వెంకన్న, తాళ్ళపల్లి సతీష్, గంజి ప్రభాకర్ రెడ్డి, కోళ్ళపాక యాకయ్య, హానుమాండ్ల కృష్ణారెడ్డి, వెంకన్న, దోకొండ యాకలక్ష్మి, వద్దిరాజు పద్మ, కందునూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# హరిపురంలో కమ్యూనిటి అవగాహన సదస్సు




**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హరిపురం గ్రామంలో ఎస్ఐ రామకృష్ణ సిసి కెమెరాలు, సైబర్ క్రైం, షీ టీం, డైల్ 100, నకిలీ విత్తనాలు, గంజాయి అదే విధంగా మత్తు పదార్థాల నియంత్రణ జనరల్ ఎలక్షన్ పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ.... సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడు వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లయితే వాటి బారి నుండి వారిని కాపాడవచ్చాన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో గంజాయి లేదా మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంలో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించబడుతోంది. ఇలాంటి సామాజిక సమస్యల్ని రూపుమాపడంలో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సి ఉంటుందని, ఇందులో భాగంగా ఎవరైనా గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, నకిలీ విత్తనాలు రవాణా, ఐడి లిక్కర్ వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా ఎవరినైనా గమనిస్తూ వెంటనే 100 నెంబర్ కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. మహిళలపై నేరాలను, సైబర్ క్రైం వంటి నేరాలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని అలాగే ప్రతి గ్రామంలోని ఇంపార్టెంట్ ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, నకిలీ విత్తనాలు రవాణా, ఐడి లిక్కర్ సరఫరా, ఉత్పత్తి చేసిన వారిపై ఉక్కుపాదం మోపి వారి మీద షీట్లు కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, హరిపురం గ్రామ సర్పంచ్ గుండేటి మధు యాదవ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలి

**- ట్రెసా అసోసియేట్ అధ్యక్షులు పి. రాజ్‌కుమార్**



**రామడుగు ప్రభాతవార్త:** స్వచ్ఛంద సంస్థల సహకారంతో తక్కువ కాల వ్యవధిలో స్వయం ఉపాధి చేపట్టి మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా ఎదిగి కుటుంబానికిఅండగా నిలువాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) అసోసియేట్ అధ్యక్షులు రామడుగు మండల తహసీల్దార్ పి. రాజ్‌కుమార్ అన్నారు. రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఉమెన్ వేల్ఫేర్ సొసైటి సంయుక్త ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మహిళలకు రెండు నెలలపాటు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ఏర్పాటు చేయగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం ఉపాధి పట్ల ఆసక్తి కలిగిన యువతులకు మహిళలకు డిమాండుకు కలిగిన కుట్టు శిక్షణతో మహిళా సాధికారికతకు దోహద పడిందని ఆర్థిక, సామాజిక, చైతన్యానికి మహిళలే మొదటి మెట్టు అని పేర్కొన్నారు. మహిళలు తమకు తాము ఆర్థిక స్థితిగతులను అభివృద్ధి పరుచుకోగలమన్న ఆత్మ విశ్వాసానికి శిక్షణలు తోడ్పడుతాయని తెలిపారు. కుటుంబ శ్రేయస్సు కోసం పరితపించే మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు స్వచ్ఛంద సంస్థలు ఉచిత శిక్షణలతో ముందుకు రావడం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని మహిళలను యువతులను గురించి శిక్షణ పొందేలా ప్రోత్సహించిన నిర్వాహకులను అభినందించారు. గత ఏప్రిల్ 15 నుంచి జూన్ 17 వరకు రెండు మాసాల వ్యవధిలో 38 మందికి పూర్తి స్థాయి కుట్టు (టైలరింగ్) శిక్షణను హెల్పింగ్ హార్ట్ ఫౌండేషన్, వి4 నీడి సంస్థ రామడుగు గ్రామ పంచాయితీ సహకారంతో తాము ఉచితంగా ఈ శిక్షణను అందజేసినట్లు నిర్వాహకులు రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు జిల్లా ఉత్తమ యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ సామాజిక కార్యకర్త జెట్టిపల్లి అనిల్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్, ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటి చైర్మెన్, టైలరింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కె. మాధురి, చిలుముల రమేష్, రైజింగ్ సన్ యూత్ క్లబ్ ప్రతినిధులు మహేష్ జేరిపోతుల, గజ్జెల మహేష్, పర్లపల్లి మహేష్‌లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సామాజిక సేవను బాద్యతగా గుర్తించాలి



**రామడుగు ప్రభాతవార్త:** సామాజిక సేవను ప్రతి ఒక్కరూ తమ వంతు బాద్యతగా గుర్తించి గ్రామాలలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలను పొందాలని ధర్మపురి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ బి రెడ్డి ప్రేమ్‌సాగర్ రెడ్డి కోరారు. మండలంలోని వెదిర గ్రామ శ్రీ వినాయక రెడ్డి సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేశోరామ్ సిమెంట్ ఫ్యాక్టరీ కంపెనీలో మేనేజర్‌గా పదవి బాద్యతలు నిర్వహించి పదవి విరమ పొందిన వంచ వెంకట్ రెడ్డి, మండల స్థాయి ఉత్తమ అంగన్‌వాడి టీచర్‌గా అవార్డు అందుకున్న అంగన్‌వాడిటీచర్ వంచ భాగ్యరాణి లకు ఆదివారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన బిరెడ్డి ప్రేమ్‌సాగర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగం చేస్తూ ప్రజలకు సేవలు అందించడం దేవుడు ఇచ్చిన గొప్ప వరం అని అలాంటి అవకాశాన్ని ప్రతి ఉద్యోగిసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వంచ సుదర్శన్ రెడ్డి, శ్రీ వినాయక రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు రాళ్లబండి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు వంచ రాజిరెడ్డి, రాళ్లబండి సంతోష్ రెడ్డి, రిటైర్డు ఆర్టీసి ఉద్యోగి వంచ కిష్టారెడ్డి, గంగాధర ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రాళ్ల బండి జనార్ధన్ రెడ్డి, వెదిర గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులువంగల భూమిరెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గుమస్తాల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక




**కేసముద్రం, జూన్ 18, ప్రభాతవార్త** కేసముద్రం వ్యవసాయ మార్కెట్ గుమస్తాల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం మార్కెట్ యార్డులో జరిగింది. అధ్యక్షుడిగా చిట్ల సంపత్, ఉపాధ్యక్షుడిగా బందారు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా కొండా సురేష్, సహాయ కార్యదర్శి గా ఎనమాల మహేందర్, కోశాధికారిగా బండి ప్రభాకర్‌లు ఎన్నికయ్యారు.

## మండల పద్మశాలిసంఘ అధ్యక్షుడిగా సామల



**కేసముద్రం, జూన్ 18, ప్రభాతవార్త** మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా సామల నర్సయ్య ఎన్నిక య్యారు. కేసముద్రం మండల కేంద్రంలో ఆదివారం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ మండలంలో సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. సమావేశంలో నర్సయ్యను సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం భాధ్యులు అలవాలరామకృష్ణ, పట్టాభి లక్ష్మయ్య, కూరపాటి వెంకటేవ్వర్లు, దొంతు పురషోత్తం, వేముల సాగర్, కొప్పుల శ్రీనివాస్, ఉరుగొండ శ్రీరాములు, రుద్ర సురేందర్, పాశికంటి శ్రీనివాస్, రాపోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఆర్సీ జిల్లాకమిటి సభ్యుడిగా గోపినాథ్



**గూడూరు, జూన్ 18, ప్రభాతవార్త** జాతీయ మానవ హక్కుల కమిటి (ఎన్‌హెచ్ఆర్సీ) జిల్లా కమిటీ సభ్యుడిగా గూడూరు మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వాంకుడోతు గోపినాథ్ నియామకమయ్యారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఎన్‌హెచ్ఆర్సీ జిల్లా నూతన కార్యవర్గ నియామకం చేపట్టారు. కాగా జిల్లా కార్యవర్గంలో ఇసి మెంబర్‌గా తనకు కూడా అవకాశం కల్పించారని గోపినాథ్ తెలిపారు. ఎన్‌హెచ్ఆర్సీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నియామకం జరిగిందని, తనపై నమ్మకం ఉంచి తనకు ఇసిగా భాధ్యతలు అప్పగించినందున తనవంతు భాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వహిస్తానని గోపినాథ్ తెలిపారు.

## హెచ్ఐవి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** హెచ్ఐవి రహిత సమాజాన్ని నిర్మిద్దామని డాక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం వడ్యాల్ తండా గ్రామంలో 85 మందికి హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. హెచ్ఐవిపై అవగాహన కల్పించారు. ఎయిడ్స్ బారిన పడకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని సూచించారు. హెచ్ఐవి లేని సమాజ ఆవిర్భావానికి ఆరోగ్య శాఖతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూలబాయి, ఉప సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, డిఎస్ఆర్‌సి కౌన్సిలర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మి, ఏఎన్ఎం భూలక్ష్మి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరమణ, ఆశా కార్యకర్త సునీత, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం

**గంగారం, జూన్ 18, ప్రభాతవార్త** మండలంలోని మర్రిగూడెం గ్రామంలో ఈనెల 19న కాంగ్రెస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ములుగు ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ జాతీయ మహిళా కార్యదర్శి డాక్టర్ ధనసరి సీతక్క హాజరువుతున్నారని, మండలంలోని పార్టీ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు అందరు హాజరై ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సింగరేణిలో నిరుద్యోగులకు అప్రెంటీస్‌షిప్

## ఈ ఏడాది 1344 మందికి అవకాశం

భూపాలపల్లి, జూన్18, ప్రభాతవార్త

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తరించిన సింగరేణి సంస్థ ఐటిఐ ఉత్తీర్ణత కలిగిన నిరుద్యోగులకు ఏడాది పాటు అప్రెంటీస్‌షిప్ ఇవ్వటం కోసం ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. ఈ ఏడాది జూన్ 10న నోటిఫికేషన్ విడుదల చేయగా ఈనెల 14 నుండి 28 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించి హార్డ్ కాపీలను ఈనెల 30లోపు ఆయా గనుల వృత్తి శిక్షణ కేంద్రాలలో అందజేయాలని ప్రకటించింది. ఈ ఏడాది 1344 మందికి అప్రెంటీస్‌షిప్ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాల వారు స్థానికులుగా అవకాశం ఇవ్వగా వీరికి 95 శాతం రిజర్వేషన్ వర్తించనున్నది. మిగిలిన ఉమ్మడి జిల్లాలకు కేవలం 05 శాతం రిజర్వేషన్ కల్పించింది. తుది ఎంపిక జాబితాను కొత్తగూడెంలోని కార్పోరేట్ కార్యాలయం ద్వారా రూపొందించనున్నారు. ఎంపిక ప్రక్రియ జూలై చివరి వారంలోగా పూర్తి చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. రెండు సంవత్సరాల ఐటీఐ పూర్తి చేసిన ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, టర్నర్, మెషనిస్టు, మెకానిక్ మోటార్ వెహికిల్, డ్రాఫ్ట్‌మెన్ కోర్సుల వారికి నెలకు రూ. 8050, ఏడాది పాటు కోర్సు కలిగిన డిజిల్ మెకానిక్, వెల్డర్ అభ్యర్థులకు నెలకు రూ. 7700 ఉపకార వేతనం అందజేస్తారు. వయస్సు 18 నుండి 28 ఏళ్లలోపు కలిగి ఉండాలని, రిజర్వేషన్ అభ్యర్థులకు 33 ఏళ్ల వరకు అవకాశం కల్పించారు. పదవ తరగతి పాస్ అయిన వారు, ఐటిఐ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్టు ఫోటోలతో వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన అనంతరం హార్డు కాపీని ఎంవిటీసీలలో ఈనెల 30 లోపు అందజేయాల్సి ఉంటుంది. సింగరేణిలో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న కార్మికులకు వయస్సుతో నిమిత్తం లేకుండా ఈ అవకాశం కల్పించగా, సింగరేణి ఉద్యోగుల పిల్లలు, సింగరేణి ప్రభావిత ప్రాంతాల వారికి సీట్ల భర్తీలో అవకాశం కల్పించనున్నారు. సింగరేణి ఏరియాలో బయటి నుంచి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు స్థానికత ప్రాతిపదికన 30 శాతం సీట్లు కేటాయించ నున్నారు.

# దేశాన్ని అగ్ర దేశాల సరసన నిలబెట్టిన మహనీయుడు నరేంద్ర మోడీ

## -జమ్మూ కాశ్మీర్ మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ నిర్మల్ సింగ్

నర్సంపేట, జూన్ 18, ప్రభాతవార్త



గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 9 ఏండ్ల పాలనలో భాగంగా ఆదివారం మహాజన జన సంపార్క్ అభియాన్ కార్యక్రమంలో ఆదివారం మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన వాసవి కళ్యాణ మండపంలో వివిధ మోర్చాలతో సమీక్ష సమావేశం ఉర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మూ కాశ్మీర్ మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ నిర్మల్ సింగ్ రావడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశం ఫస్ట్, పార్టీ సెకండ్, కుటుంబం తరువాత దేశాన్ని అగ్ర దేశాల సరసన నిలబెట్టిన మహనీయుడు, 9 సంవత్సరాల నుండి ఈ రాష్ట్రానికి 5 లక్షల కోట్లు ఇచ్చి తెలంగాణను అభివృద్ధి పదంలో నడిపిస్తుంటే రాష్ట్రానికి కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు అని తప్పుడు సమాచారం ఇస్తుంది. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను 22 తారీకు నుంచి ఇంటింటికి తీసుకెళ్లడం జరుగుతుంది అని కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి నర్సంపేటలో కాషాయ జెండా ఎగురా వేసే వరకు విశ్రమించకూడదని కేంద్ర పథకాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎడ్ల అశోక్ రెడ్డి, ప్రభారీ చదువు రామ్ చంద్ర రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు నల్లబెల్లి సురేష్, జిల్లా మహిళా మోర్చా అధికార ప్రతినిధి చిలువేరు రమేష్ రజిని భారతి, పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, సతీష్, బీజేపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ దేశంలోనే ఉత్తమ ప్రాజెక్టు

## - ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, జూన్ 18, ప్రభాతవార్త



మిషన్ భగీరథ దేశంలోనే ఉత్తమ ప్రాజెక్టు అని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ మంచి నీళ్ల పండుగ దినోత్సవం సందర్భంగా దామెర మండలం సింగరాజుపల్లి గ్రామ శివారులోని వాటర్ గ్రిడ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ సంస్థ మెట్టు శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో త్రాగునీటి సమస్యతో దశాబ్దాల పాటు ఇబ్బందులు పడ్డ ప్రజలకు స్వరాష్ట్రంలో మిషన్ భగీరథతో సీఎం కేసీఆర్ శాశ్వత పరిష్కారం చూపించారన్నారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందిస్తున్నామన్నారు. మిషన్ భగీరథ పథకంలో గ్రిడ్ భాగంగా పరకాల నియోజకవర్గంలో మొత్తం 164 ఆవాసాలకు, పరకాల మున్సిపాలిటీకి ఈ మిషన్ భగీరథ నీటిని అందజేస్తున్నామన్నారు. గతంలో నీటి కోసం యుద్ధాలు చేసిన సందార్భలు కోకొల్లలుగా చూశామని తెలిపారు. బిందెలతో రోడ్లపై క్యూలు కట్టిన రోజులు చూశామని, మహిళల నీటి కష్టాలు చూసిన సీఎం కేసీఆర్ ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం ప్రతి ఇంటికి త్రాగునీళ్ల అందిస్తున్నది వాస్తవం కాదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మున్సిపల్ ప్రజాప్రతినిదులు, మండలాల ప్రజాప్రతినిదులు, మిషన్‌భగీరథ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ఓ గొప్ప పథకం

నల్లబెల్లి, జూన్ 18, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల మంచినీటి కష్టాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం దేశంలోనే ఓ గొప్ప మంచినీటి పథకమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మంచినీళ్ల పండుగ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలోనే ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందిస్తున్న ఏకైక పథకం తెలంగాణ రాష్ట్రంలోని మిషన్ భగీరథ పేరుతో అమలవుతుందని అన్నారు. 2015లో ఈ పథకాన్ని మొదలు పెట్టి క్రమశిక్షణ నిబద్ధతతో అనతికాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఆదివాసీ గూడెలతో పాటు అన్ని గ్రామాలకు, తండాలకు శుద్ది చేసిన జలాలను అందించడంతో పాటు ఒక మనిషికి వంద లీటర్ల చొప్పున త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఈ పథకం 90 శాతం ప్రజలకు అందుతుందని మిగతా పది శాతం త్వరలోనే అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్‌కుమార్, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావు, బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, మిషన్‌భగీరథ గ్రామ పంచాయతీ సిబ్బంది వార్డు సభ్యులు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీకి స్వర్గరథం బహూకరణ

## -దాతను అభినందించిన ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, జూన్ 18, ప్రభాతవార్త



నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాన బోయిన రాజారాం తన తల్లిదండ్రి కీర్తి శేషులు నానబోయిన బుచ్చక్క- ఓదేలు జ్ఞాపకార్థం స్థానిక గ్రామ పంచాయతికి నూతన స్వర్గ రథాన్ని అందించారు. ఆదివారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా స్వర్గరథం తాలం చెయిని స్థానిక పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి స్వర్గ రథాన్ని బహూకరించడం అభినంద నీయమని దాత సర్పంచ్ రాజారాం దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్‌కుమార్, స్థానిక ఎంపిటిసి జన్ను జయరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు గోనెల పద్మ నరహరి, కోఆప్షన్ సభ్యురాలు ఎండి. నజీమా నన్నెసాహెబ్, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామలక్ష్మణ సీతా దేవికి ఇత్తడి కవచాలు అందజేత

రాయపర్తి, జూన్ 18, ప్రభాతవార్త



మండలంలోని మైలారం గ్రామంలో ప్రతిష్టా త్మకంగా నిర్మించిన రామాలయ దేవాలయంలో రామ లక్ష్మణ సీత దేవికి ఎస్ ఆర్ ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి లక్ష రూపాయల విలువ గల ఇత్తడి కవచాలను ఆదివారం ఆలయ అర్చకులు రామకృష్ణ చార్యులుకు అందజేశారు.

# అనంతాద్రిలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు


మహబూబాబాద్, జూన్18, ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని అనంతాద్రి పుణ్యక్షేత్రంలో హైకోర్టు న్యాయమూర్తి ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గుడి ప్రాశస్తిని న్యాయమూర్తికి వివరించి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట జిల్లా న్యాయమూర్తులు తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, జూన్ 18, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కాటం కొమురారెడ్డి గుండెపోటుతో శనివారం మృతిచెందడంతో ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించడంతో పాటు మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం శ్రద్దాంజలి ఘటించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం ఎంపిటిసి జన్ను జయరావు, గుమ్మడి వేణు, పూస సదయ్య, ఖ్యాతం శ్రీనివాస్, గుండాల శ్రీశైలం, నాగెల్లి తిరుపతిరెడ్డి, నాగెల్లి ప్రకాష్, మాజీ ఎంపిటిసి వైనాల వీరస్వామి, తదితరులు ఉన్నారు.